


తెలంగాణ ప్రభుత్వం

మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ - చైల్డ్ లైన్ ఫౌండేషన్

బడిలోగానీ, బడి బయటగానీ వేధింపులకు గురవుతున్నా

ఆపదలో, కష్టాలలో ఉన్న పిల్లలను రక్షించడానికి

CHILD LINE 1098 NIGHT & DAY

24 HOUR NATIONAL HELPLINE

పిల్లలతో పనిచేయిస్తున్నా, వారిని బడికి పంపకుండా వేరే కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నా

కుటుంబ సభ్యులు గానీ, బంధువులు గానీ ఇబ్బందికరంగా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నా

1098 (పది-తొమ్మిది-ఎనిమిది) ఉచిత టెలిఫోన్ సేవా సౌకర్యానికి ఫోన్ చేయండి

IN ANY EMERGENCY

DIAL 100

TELANGANA POLICE

www.tspolice.gov.in

@ Telangana State Police



రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ

తెలంగాణ, హైదరాబాదు.






Free

# తేనెపలుకులు - 3

# తెలుగు వాచకం

## మూడో తరగతి

(ఇతర మాధ్యమాలవారి కోసం)


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

## ఉపాయం

బొమ్మలు చూసి కథ చెప్పండి.




# తెలుగు నెలలు – పండుగలు

చైత్రమాసం వచ్చింది! ఉగాది పండుగ వచ్చింది!
వైశాఖ మాసం వచ్చింది! బుద్ధుని పున్నమనిచ్చింది!
జ్యేష్ఠ మాసం వచ్చింది! ఏరువాక పున్నమి తెచ్చింది!
ఆషాఢ మాసం వచ్చింది! అమ్మకు బోనం ఎత్తింది!
శ్రావణ మాసం వచ్చింది! రక్షాబంధనమిచ్చింది!
భాద్రపదమే వచ్చింది! గణపతిదేవుని నిలిపింది!
ఆశ్వయుజమే వచ్చింది! దసరా పండుగ తెచ్చింది!
కార్తీకమాసం వచ్చింది! దీపాల వరుసను పేర్చింది!
మార్గశిరమే వచ్చింది! గీతాజయంతి నిచ్చింది!
పుష్య మాసం వచ్చింది! ముగ్గుల పండుగ తెచ్చింది!
మాఘ మాసం వచ్చింది! శివరాత్రి పర్వము నిచ్చింది!
ఫాల్గుణమే వచ్చింది! రంగుల పండుగ తెచ్చింది!





SCERT TELANGANA

# తేనెపలుకులు - 3

## తెలుగు వాచకం (ఇతర మాధ్యమాలవారి కోసం)

## మూడో తరగతి


### సంపాదకమండలి

**డా॥ నందిని సిధారెడ్డి,** అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ, హైదరాబాద్.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,** ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**ఆచార్య బన్న అయిలయ్య,** ప్రధానాచార్యులు, ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యాకళాశాల, వరంగల్.

### సమన్వయం, విషయనిపుణులు

**తహసీన్ సుల్తానా,**
ప్రొఫెసర్,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**సువర్ణ వినాయక్,**
ప్రధానోపాధ్యాయుడు, తెలుగు పాఠ్యపుస్తకాల కో-ఆర్డినేటర్,
ప్రా.పా., కన్నాల, మంథని (మం),
పెద్దపల్లి జిల్లా.

**చిత్రాలు : బి. కిషోర్ కుమార్,** ఉపాధ్యాయుడు, ఊట్కూరు, నిడమనూరు (మం.), నల్లగొండ జిల్లా.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**బి. శేషుకుమారి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**ఎస్. వేంకటేశ్వర శర్మ**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం,
తెలంగాణ, హైదరాబాద్.

**టి. విజయకుమార్,** ఐ.ఎ.ఎస్.,
సంచాలకులు,
పాఠశాల విద్యాశాఖ,
తెలంగాణ, హైదరాబాద్.


విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"


**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**


SCERT TELANGANA

© Government of Telangana, Hyderabad

*First Published 2020*
*New Impression 2021*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA

# ముందుమాట

తెలంగాణలో తెలుగు మాతృభాషగా కలిగినవారితోపాటు ఉర్దూ, కన్నడం, మరాఠి, బెంగాలీ, తమిళంతో పాటు గిరిజన భాషలు మాతృభాషగాగల వారు నివసిస్తున్నారు. వీరందరూ తెలుగును నేర్చుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తెలుగును తప్పనిసరి బోధనాంశంగా నేర్పాలని 2018 మార్చిలో చట్టాన్ని చేసింది. 2018-19 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును విధిగా బోధించడం కోసం ఇతర మాధ్యమాలకు చెందిన, ఇతర మాతృభాషల విద్యార్థులను దృష్టిలోపెట్టుకొని సరళమైన తెలుగువాచకాలను ప్రభుత్వం పక్షాన రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ తెలుగు వాచకాలను రూపొందిస్తున్నది. 2018-19 విద్యా సంవత్సరం కోసం ఒకటో తరగతికి, 2019-20 విద్యా సంవత్సరం కోసం రెండో తరగతికి తెలుగువాచకాన్ని రూపొందించింది. 2020-21 విద్యాసంవత్సరం కోసం మూడో తరగతికి 'తేనె పలుకులు-3' ను రూపొందించింది.

ప్రాథమిక స్థాయిలో పిల్లలు వారి వారి మాతృభాషా సామర్థ్యాలతో పాఠశాలల్లోకి ప్రవేశిస్తున్నారు. వీరికి మొదట తెలుగు భాషను పరిచయం చేయాలి, అనగా భాషను విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం నేర్పాల్సి ఉంటుంది. ఆ తదుపరి చదువడం, రాయడం నేర్పాల్సి ఉంటుంది. ఈ వాచకంలో మూడు విభాగాలున్నాయి. మొదటి విభాగంలో పిల్లలు విని ఆనందించడానికి, పాడుకోడానికి, మాట్లాడించడానికి 'చెమ్మచెక్క', 'తప్పెట్లోయ్ తాళాలోయ్', 'పండుగలు', 'నీతి పద్యాలు' మొదలగునవి ఉన్నాయి. రెండో విభాగంలో వర్ణమాల, సరళపదాలు, గుణింత పదాలు పునరభ్యాసానికి పునశ్చరణ పాఠాలున్నాయి. వీటితోపాటు ఒత్తులను పరిచయం చేశారు. మూడో విభాగంలో పిల్లలు ఒత్తుల పదాలు, వాక్యాలను అర్థవంతంగా చదువడం, రాయడం నేర్చుకోవడానికి సన్నివేశ చిత్రాలతోకూడిన అభినయ గేయాలున్నాయి. ప్రతి పాఠంలో భాషా సామర్థ్యాలు, ఆశిస్తున్న అభ్యసన ఫలితాలకు అనుగుణంగా అభ్యాసాలున్నాయి. ఇది వాచకంగా, అభ్యాస పుస్తకంగా కూడా ఉపయోగపడుతుంది.

మూడో తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల జాబితా ఈ వాచకం మొదట ఉంది. ఇది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మార్గదర్శిగా ఉంటుంది. ఉపాధ్యాయులు ఈ వాచకాన్ని అర్థవంతంగా, సమర్థంగా ఉపయోగించడానికి వీలుగా 'ఉపాధ్యాయులకు సూచనలు' ఉన్నాయి. మూడో తరగతిలో తెలుగునేర్చుకునే పిల్లలు సంవత్సరాంతానికి తెలుగును విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం, సరళపదాలు, గుణింత, ఒత్తుల పదాలు, సరళమైన వాక్యాలను చదువడం, రాయడం చేయగలగాలి. గేయాలు, పొడుపు కథలు, చిన్న కథలు మొదలగువాటిని చదువడం, అర్థంచేసుకోగలగాలి. వీటిని సాధించడానికి ప్రతి పాఠంలోను వినడం, మాట్లాడడం, చదువడం, రాయడం, సృజనాత్మకత అనే పేర్లతో అభ్యాసాలు ఉన్నాయి.

మాతృభాషను బోధించుటకన్నా పిల్లలకు ద్వితీయభాష నేర్పడంలో ఉపాధ్యాయుల బాధ్యత మరింత ఎక్కువ. కాబట్టి తప్పనిసరిగా పిల్లలచేత విరివిగా మాట్లాడిస్తూ, అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి వీలైనంతమేరకు వాళ్ల మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేట్లు, స్వేచ్ఛగా మాట్లాడే భాషావాతావరణాన్ని కల్పించాలి. అందుబాటులోని బాలసాహిత్యాన్ని పిల్లలచేత చదివించాలి.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులకు ధన్యవాదాలు. దీని రూపకల్పనలో విషయనిపుణులుగా సేవలందించిన భాషావిభాగ సభ్యులకు, పాల్గొన్న ఉపాధ్యాయులు, చిత్రకారులు, డి.టి.పి., లేఔట్ చేసిన వారికి అభినందనలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్ అభ్యసనానికి అవసరమైన పాటవాన్ని, సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 24-09-2019 | సంచాలకులు

స్థలం : హైదరాబాద్. | రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

SCERT TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

❖ ఈ వాచకాన్ని బోధించడానికి ముందు "ఉపాధ్యాయులకు సూచనలు" ఆధారంగా సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలను చదివి అర్థం చేసుకోవాలి. పాఠాలను పరిశీలించి ప్రణాళిక రూపొందించుకొని బోధన ప్రారంభించాలి.

❖ ఈ పాఠ్యపుస్తకంలో మూడు విభాగాలున్నవి. మొదటి విభాగంలో పిల్లలు విని అర్థంచేసుకోవడం, మాట్లాడడం కోసం 'పాడుదాం' పేరుతో అభినయ గేయాలు, పద్యాలున్నాయి. వీటిని పిల్లలతో పాడించాలి, అభినయం చేయించాలి. వాటిలో ఇచ్చిన ప్రశ్నల ఆధారంగా మాట్లాడించాలి. ఈ విభాగానికి 10 పీరియళ్ళు అవసరమౌతాయి. జూన్ మాసంలో వీటిని బోధించాలి.

❖ రెండో విభాగం పిల్లలు ఒకటవ, రెండవ తరగతిలో నేర్చుకున్న సరళపదాలు, గుణింత పదాల పునశ్చరణకు, ఒత్తులను పరిచయం చేయడానికి ఉద్దేశించినది. వీటిని బోధించడానికి 25 పీరియళ్ళు అవసరమౌతాయి. జూలై మాసంలో వీటిని బోధించాలి. ఇందుకోసం తప్పనిసరిగా వర్ణమాల, అక్షరాలు, పదాల కార్డులను, పదజాల పట్టికలను రూపొందించుకొని పిల్లలకు భాషాక్రీడలు, కృత్యాల ద్వారా అభ్యాసం కల్పించాలి. ఇది పూర్తయ్యేసరికి పిల్లలు వర్ణమాలలోని అక్షరాలను, సరళ పదాలను, గుణింత పదాలను చదువగలగాలి. ఒత్తులను గుర్తించగలగాలి, రాయగలగాలి. ఆ తరువాతనే మూడో విభాగాన్ని బోధించాలి.

❖ మూడో విభాగం ఒత్తుల పదాలు, ఒత్తుల పదాలతో కూడిన వాక్యాలను పిల్లలు చదువడం, రాయడం నేర్చుకోవడానికి ఉద్దేశించినది. దీంట్లో 20 పాఠాలున్నాయి. ఒక్కో ఒత్తుకు చెందిన పదాలు, వాక్యాలు నేర్పడానికి వీలుగా ఒక్కొక్క ఒత్తుకు ఒకటి చొప్పున పాఠాలను పొందుపరిచారు. వీటిని ఆగష్టు మాసం నుండి ఫిబ్రవరి మాసాంతం వరకు బోధించాలి. ఒక్కో పాఠానికి సగటున 6 పీరియళ్ళు అవసరం కావచ్చు.

❖ మొదటి పీరియళ్ళో బొమ్మ గురించి మాట్లాడించడం. గేయాన్ని అభినయంతో పాడించడం నేర్పాలి. గేయాన్ని చార్టుపై రాసి ప్రదర్శించాలి. ప్రొజెక్టర్ ఉంటే దాని ద్వారా చూపించవచ్చు. గేయంలో ఒత్తులకు చెందిన కీలక పదాలను, వాక్యాలను గుర్తింపచేయాలి. ఇందుకోసం గేయంతోపాటు, కీలక పదం, కీలక పదంలోని అక్షరాలకు చెందిన పదాల కార్డులు (ఫ్లాష్ కార్డులు) వినియోగించాలి. 'వినడం–మాట్లాడడం'లోని ప్రశ్నల ద్వారా పిల్లల్ని మాట్లాడించాలి. అదనపు ప్రశ్నలు కూడా అడగాలి.

❖ రెండు, మూడో పీరియళ్ళలో చదువడం అభ్యాసాలను నల్లబల్లను ఉపయోగించి నేర్పాలి. ఆ తదుపరి పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను చేయించాలి. సామగ్రిని వినియోగించాలి.

❖ నాలుగు, ఐదు పీరియళ్ళలలో రాయడం అభ్యాసాలు చేయించాలి. వీటిని నేర్పడానికి నల్లబల్లను ఉపయోగించాలి.

❖ ఆరో పీరియళ్ళలో సృజనాత్మక అభ్యాసాన్ని చేయించాలి. ఐతే రెండో రోజు నుండి మొదటి ఐదు నిమిషాలు పిల్లలతో మాట్లాడించడం, గేయాన్ని పాడించి అభినయం చేయించిన తరువాతనే అభ్యాసాలను ప్రారంభించాలి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

❖ ఈ పాఠ్యపుస్తకాన్ని ఉపయోగించడం ద్వారా విద్యాసంవత్సరాంతానికి సాధించాల్సిన సామర్థ్యాల జాబితా పాఠ్యపుస్తకం (viii) పేజీలో ఉంది. వీటిని పిల్లలు సాధించేలా చూడాలి.

❖ ప్రారంభంలో పిల్లలు వారి మాతృభాషలో మాట్లాడుతారు. ఐతే వాటిని తెలుగు భాషలో ఏమంటారో చెప్పాలి. సాధారణంగా పిల్లలు పదాలతో ప్రారంభించి క్రమంగా వాక్యాలను మాట్లాడడానికి అలవాటుపడతారు. పిల్లలు ఇలా మాట్లాడేటప్పుడు దోషాలను ఎత్తిచూపకూడదు. వారి భాషతో పోల్చి తెలుగులో ఎలా మాట్లాడాలో అర్థం చేయించాలి.

❖ తెలుగు పాఠ్యపుస్తకంతోపాటు తప్పనిసరిగా పిల్లలదగ్గర ఒక నోటు పుస్తకం కూడా ఉండాలి. ప్రతి రోజూ పిల్లలతో పదాలను రాయించాలి. ఉక్తలేఖనం చేయించాలి.

❖ పాఠాలను బోధించేప్పుడు పిల్లలతో వీలైనన్ని పదాలు, వాక్యాలు చెప్పించాలి. వాటిని నల్లబల్లపై రాసి చదివించాలి.

❖ ఉపాధ్యాయులు వార్షిక, పాఠ్య ప్రణాళికలు రూపొందించుకోవాలి. అన్ని పాఠాలను దృష్టిలో పెట్టుకొని వార్షిక ప్రణాళికను, ఒక్కో పాఠం కోసం పాఠ్య ప్రణాళికను రాసుకోవాలి.

❖ వార్షిక ప్రణాళికలో కింది అంశాలుంటాయి.

1) తరగతి 2) సబ్జెక్టు 3) అవసరమైన పీరియళ్ళ సంఖ్య

4) విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు

5) మాసాలవారీగా పాఠాల విభజన

| మాసం పేరు | బోధించే పాఠం | అవసరమైన కాలాంశాలు | అవసరమైన వనరులు / సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు / సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| | | | | |

6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు 7) ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు

❖ ఒక పాఠాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

1) పాఠం పేరు 2) అవసరమైన పీరియళ్ళ సంఖ్య 3) పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు

4) పీరియళ్ళ వారీగా విభజన

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధన వ్యూహం | సామగ్రి / వివరాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

5) ఉపాధ్యాయుడి తయారీ, అదనపు సమాచారసేకరణ 6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు

❖ పిల్లలకు తెలుగు భాషపైన పట్టు రావడానికి తప్పనిసరిగా వార్తాపత్రికలు, సంచికలు, బాలసాహిత్యం అనగా చిత్ర కథలు, కార్టూన్లు, అభినయ గేయాలు మొదలగువాటిని చదివించాలి. పిల్లలకు చదువడం రాదు అని అనుకోకూడదు. వాటిని మొదట ఉపాధ్యాయులు చదివి వినిపించాలి, అనిపించాలి, ఆ తదుపరి చదువమనాలి.

SCERT TELANGANA

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

# వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** ప్రధానోపాధ్యాయుడు,
కో–ఆర్డినేటర్, కన్నాల, మంథని, పెద్దపల్లి జిల్లా.

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
యు.పి.ఎస్. –అంగరాజుపల్లె, మంచిర్యాల.

**అవుసల భానుప్రకాశ్,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా., లోనికలాన్,
మునిపల్లి మండలం, సంగారెడ్డి

**ఎల్.ఎం.ప్రసాద్,** తె.ప.,
సి.పి.ఎల్. అంబర్‌పేట్, హైదరాబాద్.

**పల్లి మాధవి,** టి.పి.,
భారతీయ విద్యాభవన్, జూబ్లిహిల్స్,
ఆత్మకూరి రామారావు పాఠశాల, హైదరాబాద్.

**ఎస్. జ్యోతి,** టి.పి.,
జి.హెచ్.ఎస్.టి.డి. సింగ్,
బాబానగర్, హైదరాబాద్.

**డా॥ సముద్రాల శ్రీనివాసాచార్య,** ఎస్.ఎ.,
జి.ప.ఉ.పా., నర్సాపూర్, వెంకటాపూర్ మం.
ములుగు జిల్లా.

**సనా ఫాతిమా,** టి.పి.,
యం.ఎస్.క్రియేటివ్ పాఠశాల,
హైదరాబాద్.

**ఎస్. విజయభాస్కర్,** టి.పి.,
జి.హెచ్.ఎస్., అఫ్జల్‌గంజ్,
హైదరాబాద్.

**పల్లెర్ల రామమోహనరావు,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా. వేముల,
మూసాపేట, మహబూబ్‌నగర్.

**గాజుల రవీందర్,** స్కూ.అ.,
జి.హెచ్.ఎస్, కార్ఖానగడ్డ, కరీంనగర్

**సంబరాజు రవిప్రకాశ రావు,** ఎస్.జి.టి.,
ప్రా.పా., గోవిందాయిపల్లె తాండ,
కడ్తాల్, రంగారెడ్డి.

**పురిమళ్ల సునంద,** స్కూ.అ.,
కె.వి.ఎమ్.జడ్.పి.ఎస్.ఎస్., ఆళ్ళపాడు,
బోనకల్, ఖమ్మం.

**చక్రవర్తుల శ్రీనివాస్,** టి.పి.,
జడ్.పి.హెచ్.ఎస్., చర్లపల్లి,
వరంగల్ రూరల్.

**కె.కె.వేంకటశర్మ,** టి.పి.,
జి.హెచ్.ఎస్., మొఘల్‌పుర నెం–1,
హైదరాబాద్.

**కలకుంట్ల శ్రీలత,** ఉపాధ్యాయిని,
ప్రా.పా., ఆరేపల్లి, సుల్తానాబాద్ మండలం,
పెద్దపల్లి జిల్లా.

**డి. సురేఖ,** ఉపాధ్యాయిని,
ప్రా.పా., రామడుగు,
కరీంనగర్ జిల్లా.

**కె. ఉపేందర్ రావు,** ఎస్.జి.టి.,
యం.పి.పి.ఎస్., పీర్యాతాండ,
తుర్కపల్లి, యాదాద్రి భువనగిరి.

**డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.

SCERT TELANGANA

# మూడో తరగతి పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసనాఫలితాలు

## I. విని అర్థం చేసుకోవడం, స్వేచ్ఛగా మాట్లాడడం

- తమ పరిసరాల గురించి, నిత్య వ్యవహారాలకు సంబంధించిన సూచనలు, ప్రశ్నలు విని అర్థం చేసుకోగలగాలి. ప్రతిస్పందించాలి.
- పరిచిత అంశాలకు చెందిన అభినయ గేయాలు విని అర్థం చేసుకోగలగాలి, ప్రశ్నలకు జవాబులు చెప్పగలగాలి.
- తెలిసిన వాటి గురించి విషయ క్రమంలో మూడు నాలుగు వాక్యాల్లో చెప్పగలగాలి.
- పక్షులు, జంతువులు, పండ్లు, మొక్కలు, చెట్లు, పరిసరాలు మొదలగువాటి గురించి సొంతమాటల్లో చెప్పగలగాలి.
- ద్విత్వ, సంయుక్తాక్షరాల మధ్య ధ్వని భేదాన్ని గుర్తించగలగాలి.
- ద్విత్వ, సంయుక్తాక్షరాలతో ఏర్పడే పదాలను, వాక్యాలను స్పష్టంగా ఉచ్చరించగలగాలి.

## II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం

- సరళ, గుణింత పదాలను ధారాళంగా చదువగలగాలి.
- ద్విత్వ, సంయుక్తాక్షరాల పదాలను, వాక్యాలను ధారాళంగా చదువగలగాలి.
- అభినయ గేయాలు, పొడుపు కథలు, చిన్న చిన్న కథలు, గేయాలను ధారాళంగా చదువాలి. అర్థం చేసుకోవాలి.

## III. రాయడం.

- ద్విత్వ, సంయుక్తాక్షర పదాలను, వాక్యాలను తప్పుల్లేకుండా రాయగలగాలి.
- తెలిసిన వాటి గురించి మూడు నాలుగు వాక్యాలను సొంతంగా రాయగలగాలి.
- ప్రశ్నలకు జవాబులు చెప్పగలగాలి, రాయగలగాలి.

## IV. సృజనాత్మకత.

- పరిచిత బొమ్మలను గీసి, వాటికి రంగులు వేయగలగాలి.
- పరిచిత అభినయ గేయాలకు అభినయం చేయగలగాలి.
- బొమ్మల ఆధారంగా సంభాషణ / కథలు చెప్పగలగాలి.
- సూచనల ఆధారంగా పొడుపు కథలు రాయగలగాలి.

SCERT TELANGANA

# విషయ సూచిక


| క్ర. సం. | పాఠం పేరు | నేర్చుకోవాల్సినవి | పీరి యడ్లు | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| I. | వినండి-పాడండి-మాట్లాడండి | | | | |
| | 1) చెమ్మచెక్క | వినడం,అర్థం చేసుకోవడం, పాడడం, అభినయించడం, మాట్లాడడం | 10 | జూన్ | 2 |
| | 2) తప్పెట్లోయ్ తాళాలోయ్ | | | | 3 |
| | 3) పలకరింపు | | | | 4 |
| | 4) పద్యాలు | | | | 5 |
| II. | సంసిద్ధతా పాఠాలు | | | | |
| | 1) వర్ణమాల | పునశ్చరణ | 5 | జూలై | 6 |
| | 2) సరళపదాలు | " | 5 | | 8 |
| | 3) గుణింత గుర్తులు | " | 5 | | 12 |
| | 4) గుణింత పదాలు | " | 5 | | 14 |
| | 5) ఒత్తులు పరిచయం | పరిచయం | 5 | | 19 |
| III. | పాఠాలు | | | | |
| | 1) చుక్కలు - క్క | ్క - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | ఆగస్టు | 21 |
| | 2) ముగ్గులు - గ్గ | ్గ - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | ఆగస్టు | 25 |
| | 3) పిచ్చుక - చ్చ | ్చ - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | ఆగస్టు | 29 |
| | 4) బుజ్జిమేక - జ్జ | ్జ - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | ఆగస్టు | 33 |
| | 5) చెట్టు - ట్ట | ్ట - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | సెప్టెంబరు | 37 |
| | 6) బుడ్డోడు - డ్డ | ్డ - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | సెప్టెంబరు | 41 |
| | 7) బత్తాయిపండు - త్త | ్త - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | సెప్టెంబరు | 45 |
| | 8) ఎద్దుల బండి - ద్ద | ్ద - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | అక్టోబరు | 49 |
| | 9) చిన్నిపాపాయి - న్న | ్న - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | అక్టోబరు | 53 |
| | 10) కప్ప - ప్ప | ్ప - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | నవంబరు | 57 |
| | 11) మబ్బులు - బ్బ | ్బ - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | నవంబరు | 61 |
| | 12) భలేబొమ్మ - మ్మ | ్మ - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | నవంబరు | 65 |
| | 13) బియ్యం | ్య - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | డిసెంబరు | 69 |
| | 14) గుర్రం | ్ర - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | డిసెంబరు | 73 |
| | 15) పిల్లలం | ్ల - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | డిసెంబరు | 77 |
| | 16) మువ్వ | ్వ - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | జనవరి | 81 |
| | 17) ఇంద్రధనుస్సు | ్స - ఒత్తు పదాలు, వాక్యాలు | 6 | జనవరి | 85 |
| | 18) పొడుపుకథలు | వాక్యాలు అర్థంచేసుకోవడం | 6 | ఫిబ్రవరి | 89 |
| | 19) ఆవు పులి (కథ) | చిన్న కథలు అర్థంచేసుకోవడం | 6 | ఫిబ్రవరి | 94 |
| | 20) చిట్టిమొక్క | గేయం అర్థంచేసుకోవడం | 6 | ఫిబ్రవరి | 100 |



SCERT TELANGANA

# 1. చెమ్మచెక్క

చెమ్మచెక్క
చారడేసి మొగ్గ
అట్లు పొయ్యంగ
ఆరగించంగ
ముత్యాల చెమ్మచెక్క
ముగ్గులెయ్యంగ
రత్నాల చెమ్మచెక్క
రంగులెయ్యంగ
పగడాల చెమ్మచెక్క
పందిరెయ్యంగ
సీతమ్మ చెయ్యి
రాముడందుకోంగ
సీతారాముల పెండ్లి
చూసివద్దాం రండి

**మాట్లాడండి :-**

1) ఈ గేయం దేని గురించి ఉన్నది?
2) ఆడుకుంటూ పాడుకునే పాటలు పాడండి.



SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 2. తప్పెట్లోయ్ తాళాలోయ్



తప్పెట్లోయ్ తాళాలోయ్
దేవుడి గుళ్ళో బాజాలోయ్

పళ్ళూ పూలు దేవుడికోయ్
పప్పూ బెల్లము పిల్లలకోయ్

గుడి గోపురము దేవుడికోయ్
గుడి బడి రెండూ పాపలకోయ్

అందరి మొక్కులు దేవుడికోయ్
అందరి ముద్దులు పాపలకోయ్

**మాట్లాడండి :-**

1) దేవుడికి ఏమేమి ఇవ్వాలి?
2) పిల్లలకు ఏమేమి కావాలి?

SCERT TELANGANA

# 3. పలకరింపు



పువ్వు వంటి మనసుతో
నవ్వుకో హాయిగా!
చిరునవ్వుతో నీవు
పలకరించు తీయగా!

పూలవలె నీవు కూడ
పరులకుపకరించవోయి!
పరులకుపకరించినపుడే
పదుగురు నిను మెచ్చురోయి!

**మాట్లాడండి :-**

1) ఇతరులను ఎలా పలుకరించాలి? ఎందుకు?
2) పరులకు ఎలా ఉపయోగపడాలి?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

# 4. పద్యాలు


1) మేడిపండు చూడ మేలిమైయుండును
పొట్టవిప్పి చూడ పురుగులుండు
పిరికివాని మదిని బింకమీలాగురా!
విశ్వదాభిరామ వినురవేమ!



2) ఎప్పటి కెయ్యది ప్రస్తుత
మప్పటి కామాటలాడి యన్యుల మనముల్
నొప్పింపక తానొవ్వక
తప్పించుక తిరుగువాడె ధన్యుడు సుమతీ!



3) గడచిపోయినట్టి క్షణము తిరిగిరాదు
కాలమూరకెపుడు గడపబోకు
దీపమున్నయపుడె దిద్దుకోవలెనిల్లు
విలువ నెరిగి చదువు తెలుగుబిడ్డ



మాట్లాడండి :-

1) పై పద్యాలను కంఠస్థం చేయండి. ఇలాంటి పద్యాలను ఎందుకు నేర్చుకోవాలి?

SCERT TELANGANA

# 1. వర్ణమాల

## I. చదువడం

అ) కింది వర్ణమాలను చూడండి. అక్షరాలను చదువండి.

**అచ్చులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | |

**హల్లులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష ఱ |

SCERT TELANGANA

## ఆ) సూచనలకు అనుగుణంగా వర్ణమాలలో చూసి చదువండి.

1) వర్ణమాలలోని ఎరుపురంగు అక్షరాలను చదువండి (హ్రస్వాలు).

2) నీలం రంగులో ఉన్న అక్షరాలను చదువండి (దీర్ఘాలు).

3) గులాబి రంగు అక్షరాలను చదువండి (మహాప్రాణాలు).

4) కింది అక్షరాల్లోని తేడాను గమనించి చదువండి.

| | | |
|---|---|---|
| క - ఖ | డ - ఢ | ప - ఫ |
| జ - ఝ | ద - ధ | బ - భ |

## II. రాయడం

## అ) కింది ఖాళీలలో వర్ణమాల ఆధారంగా అక్షరాలను రాయండి.

1) అ ______ ______ ఈ

2) క ______ ______ ఘ

3) మ ______ ______ ల

4) త ______ ______ ______

5) ______ ష ______

6) కింది బొమ్మలను చూడండి. ఇవి ఏ అక్షరంతో మొదలవుతున్నవి? ఆ అక్షరాన్ని రాయండి.

 ____________  ____________

 ____________  ____________

SCERT TELANGANA

# 2. సరళ పదాలు

## I. చదువడం

అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చెప్పండి, చదువండి, మాట్లాడండి.


పలక


తబల


అరక



ఈత


సవరం


ఊయల



శనగ


ఆట


చదరంగం


ఉమ జడ


ఇటుక


ఎలుక-ఏనుగు



ఒకటి



ఓడ


ఔషధం

SCERT TELANGANA



శంఖం


పింఛం


కంఠం


రథం


ఫలం


మేఘం


ఝషం


ఢంక


ధనం


భజన


హంస


తాళం



అక్షరం


వీణ


ఱంపం


SCERT TELANGANA

### ఆ) కింది బొమ్మలను పదాలతో జతపరచండి.

1)  దండ

2)  పంజరం

3)  పలక

4)  ఈల

### ఇ) కింది పదాలను చదవండి. వాటిలోని అక్షరాలను వర్ణమాలలో చూపండి.

| | | | |
|---|---|---|---|
| ఆలయం | ఊడ | గంట | భవనం |

### ఈ) కింది పదాలను చదవండి.


| | | | |
|---|---|---|---|
| అరక | ఆట | ఇవతల | ఈల |
| ఉంగరం | ఊడ | ఎద | ఓడ |
| ఔషధం | అందం | కడవ | గంప |
| చదరం | జంట | ఝషం | రణం |
| రథం | పనస | బలపం | భజన |
| మంచం | వడ | శంఖం | హంస |


పై పదాలలో ఏ అక్షరం ఎక్కువసార్లు వచ్చిందో చెప్పండి.

SCERT TELANGANA

## II. రాయడం

అ) కింది బొమ్మల పేర్లు రాయండి.













ఆ) ... అక్షరాలను చ... ...టితో వచ్చే ప... ...ండి.

| | | | | |
|---|---|---|---|---|
| డ | ఊ | జ | ట | శ |
| వ | అ | ల | బ | ఉ |
| క | మ | ఈ | చ | ర |
| త | స | ద | ప | య |
| థ | ధ | ఆ | ం | గ |

SCERT TELANGANA

# 3. గుణింతపు గుర్తులు

అ) చిత్రాల ఆధారంగా పదాలను చదువండి. గుణింతాక్షరాల గుర్తును రాయండి.

| చిత్రం | పదం | గుణింతాక్షరం | గుణింతపు గుర్తు |
|---|---|---|---|
|  | కాకర | కా | |
|  | జింక | జి | |
|  | చీమ | చీ | |
|  | మునగ | ము | |
|  | శూలం | శూ | |
|  | గృహం | గృ | |
|  | గెల | గె | |
|  | మేక | మే | |
|  | రైలు | రై | |
|  | బొంగరం | బొ | |
|  | గోడ | గో | |
|  | గౌను | గౌ | |

SCERT TELANGANA

## ఆ) కింది పట్టికలోని అక్షరాలను గుణింతంతో రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | | | | | | | | | | | |
| గ | | | | | | | | | | | |
| చ | | | | | | | | | | | |
| జ | | | | | | | | | | | |
| ట | | | | | | | | | | | |
| డ | | | | | | | | | | | |
| ణ | | | | | | | | | | | |
| త | | | | | | | | | | | |
| ద | | | | | | | | | | | |
| న | | | | | | | | | | | |
| ప | | | | | | | | | | | |
| బ | | | | | | | | | | | |
| మ | | | | | | | | | | | |
| య | | | | | | | | | | | |
| ర | | | | | | | | | | | |
| ల | | | | | | | | | | | |
| వ | | | | | | | | | | | |
| శ | | | | | | | | | | | |
| ష | | | | | | | | | | | |
| స | | | | | | | | | | | |
| హ | | | | | | | | | | | |

SCERT TELANGANA

# 4. గుణింత పదాలు

## I. చదువడం

అ) కింది పట్టికలోని గుణింత పదాలను చదువండి. ఏయే గుణింతాక్షరాలకు పదాలు లేవో చెప్పండి.

| గుణింతం | | పదాలు | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న |
| ఆ | ా | కాయ | గాలం | చాయ | జామ | టాట | డాబా | తాత | దానం | నావ |
| ఇ | ి | కిటికి | గిరక | చివర | జింక | | డింగరి | తిలకం | దివిటి | నిజం |
| ఈ | ీ | కీలు | గీత | చీర | జీడి | టీక | డీలా | తీగ | దీపం | నీడ |
| ఉ | ు | కుండ | గుడి | చురుకు | రాజు | కాటు | శివుడు | తురుము | దురద | నుదురు |
| ఊ | ూ | కూజా | గూడు | చూరు | జూలు | టూకీ | గూడు | తూము | దూరం | నూరు |
| ఋ | ృ | కృప | గృహం | | | | | తృణం | దృఢం | నృపుడు |
| ఎ | ె | కెరటం | గెలుపు | చెరుకు | జెండా | టెంక | దండెం | తెలుపు | పందెం | నెల |
| ఏ | ే | కేక | గేదె | చేను | జేబు | టేకు | డేగ | తేలు | దేవుడు | నేల |
| ఐ | ై | కైక | గైరి | చైత్రం | జైలు | | | తైలం | దైవం | నైజం |
| ఒ | ొ | కొడుకు | గొడుగు | చొరవ | జొన్న | | డొంక | తొందర | దొర | నొసలు |
| ఓ | ో | కోడలు | గోడ | చోటు | జోల | టోపి | డోలు | తోట | దోస | నోరు |
| ఔ | ౌ | కౌలు | గౌరి | చౌక | జౌళి | | | తౌడు | దౌడు | నౌక |
| ం | ం | కంప | గంప | చందనం | జంట | టంకం | డంబం | తంగేడు | దండ | నంది |


SCERT TELANGANA

## పదాలు

| ప | బ | మ | య | ర | ల | వ | శ | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పాట | బాట | మామ | యాగం | రాగం | లాభం | వాన | శాపం | సాగరం | హారం | భళా |
| పిలక | బిరడా | మిరప | హాయి | రింగు | లింగం | వింత | శిరం | సిగ | హిమం | తాళి |
| పీట | బీర | మీగడ |  | శరీరం | లీల | వీధి | శీతలం | సీసా | హీనం | ఖాళీ |
| పులుపు | బురద | మునుగు | యువత | రుచి | కాలు | ఆవు | శునకం | సుధ | హుండి | తళుకు |
| పూలు | బూర | మూర | మయూరం | రూపం | లాలూచి | మావూరు | శూలం | సూది | హూనం |  |
| పృథివి | బృందం | మృగం |  |  |  | వృక్షం | శృంగం | సృజన | హృదయం |  |
| పెరుగు | బెరడు | మెడ | పోయెను | రెండు | లెంప | వెదురు | శెట్టి | సెలవు | హెచ్చు |  |
| పేరు | బేరం | మేడ | సెలయేరు | రేగు | లేత | వేరు | శేషం | సేరు | హేమం | కళేబరం |
| పైసలు | బైరాగి | మైదాకు | సరియైన | రైతు | మేలైన | వైరం | శైలి | సైకిలు | హైమ |  |
| పొగరు | బొంగరం | మొసలి |  | రొద | లొసుగు |  | శొంఠి | సొగసు | హొయలు |  |
| పోరు | బోనం | మోసం | యోగి | రోకలి | లోటు |  | శోభ | సోమరి | హోరు | కాళోజి |
| పౌరుడు | బౌద్ధం | మౌనం |  | రౌతు | లౌకికం |  | శౌరి | సౌధం | హౌరా |  |
| పంది | బంతి | మంద | యంత్రం | రంపం | లంక | వంద | శంఖం | సంత | హంస | తాళం |

SCERT TELANGANA

ఆ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లను చదువండి.



తాత



కిటికి



మీసం



గుండి



మూకుడు



వృక్షం



మేక



రైతు



కోతి

ఇ) పై పదాలలోని గుణింతాక్షరాలను కింది పట్టికలో రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |
| | | | | | | | | | | | |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

**ఈ) కింది వాక్యాలను చదువండి. తప్పు, ఒప్పులను గుర్తించండి. బ్రాకెటులో (✓) లేక (✗) ను ఉంచండి.**

1) రోజూ ఆటలు ఆడాలి. ( )

2) రోజూ వేళకు బడికిపోవాలి. ( )

3) ఏ రోజు పాఠాలు ఆ రోజే చదువాలి. ( )

4) తోటి వారితో కలసిమెలసి ఉండాలి. ( )

5) ఇతరులకు సహాయం చేయకూడదు. ( )

**ఉ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు చెప్పండి.**

ఫాతిమ, సీత కలసిమెలసి ఉంటారు. వారు బడికి కలసివెళతారు. ఫాతిమ బాగా పాటలు పాడుతుంది. సీత బాగా ఆటలు ఆడుతుంది.

1) ఫాతిమ, సీత ఎలా ఉంటారు?

______________________________

2) వారు రోజూ ఎక్కడికి వెళతారు?

______________________________

3) ఎవరు పాటలు బాగా పాడుతారు?

______________________________

4) ఎవరు ఆటలు బాగా ఆడుతారు?


______________________________

SCERT TELANGANA

## II. రాయడం

### అ) కింది బొమ్మల కింద వాటి పేర్లు రాయండి.





















### ఆ) కింది పట్టిక ఆధారంగా వాక్యాలను రాయండి.

| | | |
|---|---|---|
| రజని | ఆటలు | ఉంటారు |
| షబానా | పాటలు | ఆడుతుంది |
| కరుణ | కథలు | పాడుతుంది |
| వారు | కలిసిమెలిసి | చెబుతుంది |

SCERT TELANGANA

# 5. ఒత్తులు - పరిచయం

కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. ఒత్తు అక్షరాన్ని గుర్తించి "గుర్తు"ను ☐ లో రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
|  | - చుక్కలు | - క్క | - 'క' ఒత్తు | ☐ |
|  | - ముగ్గులు | - గ్గ | - 'గ' ఒత్తు | ☐ |
|  | - పిచ్చుక | - చ్చు | - 'చ' ఒత్తు | ☐ |
|  | - బుజ్జిమేక | - జ్జి | - 'జ' ఒత్తు | ☐ |
|  | - చెట్టు | - ట్టు | - 'ట' ఒత్తు | ☐ |
|  | - బుడ్డోడు | - డ్డో | - 'డ' ఒత్తు | ☐ |
|  | - బత్తాయి పండు | - త్తా | - 'త' ఒత్తు | ☐ |
|  | - ఎద్దుల బండి | - ద్దు | - 'ద' ఒత్తు | ☐ |

SCERT TELANGANA

 – చిన్నిపాపాయి – న్న – ‘ న ’ ఒత్తు

 – కప్ప – ప్ప – ‘ ప ’ ఒత్తు

 – మబ్బులు – బ్బ – ‘ బ ’ ఒత్తు


 – భలేబొమ్మ – మ్మ – ‘ మ ’ ఒత్తు

 – బియ్యం – య్య – ‘ య ’ ఒత్తు

 – గుర్రం – ర్ర – ‘ ర ’ ఒత్తు

 – పిల్లలు – ల్ల – ‘ ల ’ ఒత్తు

 – మువ్వ – వ్వ – ‘ వ ’ ఒత్తు

 – ఇంద్రధనుస్సు – స్స – ‘ స ’ ఒత్తు

SCERT TELANGANA

# 1. చుక్కలు - (క్క)



చుక్కలు చుక్కలు చుక్కలు
లెక్కకు మించిన చుక్కలు
ఆకాశంలో మిలమిల మెరిసే
జాబిలి చుట్టూ చక్కని చుక్కలు
మబ్బుల మాటున చందమామతో
ముచ్చటలాడే చుక్కలు చుక్కలు

## I వినండి - మాట్లాడండి

అ) ఆకాశంలో చుక్కలు ఎప్పుడు ఉంటాయి? ఎలా ఉంటాయి?

ఆ) చుక్కలను చూస్తున్నప్పుడు మీరు ఏమనుకుంటారు?

## II చదువండి

**అ) కింది వాక్యాలను చదువండి. గేయంలో గుర్తించండి. ఆ వాక్యాల కింద గీత గీయండి.**

1) ముచ్చటలాడే చుక్కలు చుక్కలు

2) చుక్కలు చుక్కలు చుక్కలు

3) లెక్కకు మించిన చుక్కలు

4) జాబిలి చుట్టూ చక్కని చుక్కలు

**ఆ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను చెప్పండి.**

1) అక - అక్క

2) ఉకు - ఉక్కు

3) ముకు - ముక్కు

4) చుక - చుక్క

5) నక - నక్క

6) ఎకాలు - ఎక్కాలు

7) చికుడు - చిక్కుడు

8) రెకలు - రెక్కలు

**ఇ) బొమ్మల ఆధారంగా కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాల మధ్యన తేడాను చెప్పండి.**



కుక్క



జట్కా

★ 'కుక్క'లో 'క' కు ' ్క ' ఒత్తు వచ్చింది కదా? ఇలా 'క' లేదా 'క' గుణింతపు అక్షరాలకు ' ్క ' ఒత్తు ఉంటే వాటిని **'ద్విత్వాలు'** అంటారు.

★ 'జట్కా'లో 'టా' కు '్క' ఒత్తు వచ్చింది కదా? ఇలా వేరే అక్షరాలకు '్క' ఒత్తు ఉంటే వాటిని **'సంయుక్తాలు'** అంటారు.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఈ) కింది వాటిలో ద్విత్వాలు, సంయుక్తాలను గుర్తించండి. వాటిని పట్టికలో రాయండి.

| | | |
|---|---|---|
| మక్కలు | దిక్కు | ఉల్క |
| ముర్కులు | బుక్కెడు | చక్కెర |
| పక్కన | గోల్కొండ | కర్నాటకం |
| చమత్కారం | ఎక్కడం | వక్కలు |
| బొక్కెన | చిట్కా | లెక్కలు |

| ద్విత్వాలు | సంయుక్తాలు |
|---|---|
| | |

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో '్క' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | కా | కి | కీ | కు | కూ | కె | కే | కై | కొ | కో | కౌ | కం | కః |
| క్క | | | | | | | | | | | | | |

SCERT TELANGANA

ఆ) కింది బొమ్మలకు పేర్లు రాయండి.

______ ______ ______ ______

ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలను రాయండి.

| | | |
|---|---|---|
| ము | క్క | అ |
| క్కె | చె | తొ |
| ర | ఉ | క్కు |
| ఎ | క్కా | లు |

ఉదా: ముక్కెర ______

______ ______

______ ______

______ ______


______ ______

## IV సృజనాత్మకత

అ) ఆకాశంలో చందమామను చూడండి. చందమామ, చుక్కలను గీసి రంగులు వేయండి.

SCERT TELANGANA

# 2. ముగ్గులు - (గ్గ)



రంగుల ముగ్గులు

రతనాల ముగ్గులు

ముచ్చటైన ముగ్గులు

ముత్యాల ముగ్గులు

అందమైన ముగ్గులు

ఇంటి ముందు ముగ్గులు

## I వినండి - మాట్లాడండి

అ) ముగ్గులు ఎప్పుడెప్పుడు వేస్తారు?

ఆ) పాఠంలోని బొమ్మలో ఏమేమి ఉన్నాయి?

SCERT TELANGANA

## II చదువండి

**అ) కింది పాఠంలోని గేయ వాక్యాలు తారుమారైనాయి. పాఠం చదివి వాటిని సరైన వరుసలో పెట్టండి.**

రతనాల ముగ్గులు ______________________

ముత్యాల ముగ్గులు ______________________

ముచ్చటైన ముగ్గులు ______________________

రంగుల ముగ్గులు ______________________

**ఆ) పాఠంలో గ – ' ్గ ' ఒత్తు పదాలను గుర్తించండి. ఆ పదాల కింద గీత గీయండి.**

**ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తించండి. స్పష్టంగా చదువండి.**

1) లగం – లగ్గం 2) దగు – దగ్గు

3) మగం – మగ్గం 4) రగు – రగ్గు

**ఈ) కింది పదాలను చదువండి. వేరే అక్షరాలకు ' ్గ ' ఒత్తు పదాల కింద గీత గీయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| బుగ్గ | దర్గా | అగ్గి | బుగ్గి | దగ్గు |
| రగ్గు | బొగ్గు | దుర్గ | విగ్గు | ఉగ్గు |
| మగ్గం | ముగ్గు | మొగ్గ | ఖడ్గం | లగ్గం |
| మార్గం | సద్గుణం | పగ్గం | దగ్గర | వర్గం |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఉ) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి. చదువండి.

( దుర్గ, బుగ్గ, ఉగ్గు, దగ్గు, దగ్గర )

1) రజని __________ జామకాయ ఉంది.

2) శ్రీను, గోపి __________ గుడికి వెళతారు.

3) తాతకు __________ రాలేదు.

4) సీత __________ మీద చుక్క ఉంది.

5) అమ్మ పాపాయికి __________ తినిపించింది.

## III రాయండి


అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ' ్గ ' ఒత్తు చేర్చి రాయండి.

| గ | గా | గి | గీ | గు | గూ | గె | గే | గై | గొ | గో | గౌ | గం | గః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| గ్గ | | | | | | | | | | | | | |

ఆ) కింది బొమ్మల పేర్లు రాయండి.


__________


__________


__________


__________


__________


__________

SCERT TELANGANA

ఇ) కింది పదాలను జతపరచండి. వాటితో వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| అక్కకు | బిగ్గరగా అరిచాడు | ________ |
| బావి దగ్గర | లగ్గం కుదిరింది | ________ |
| రవి | బొక్కెన ఉంది | ________ |
| గులాబీ మొక్క | నల్గొండ | ________ |
| మా ఊరు | మొగ్గ వేసింది | ________ |


## IV సృజనాత్మకత

అ) మీకు నచ్చిన ఏదైనా ఒక ముగ్గును గీసి రంగులు వేయండి.

SCERT TELANGANA



# 3. పిచ్చుక - (చ్చ)



అదిగదిగో పిచ్చుక గూడు
ముచ్చటగా ఉన్నది చూడు
ఎండుపొరకలు, గడ్డిపరకలతో
పిచ్చుక నేర్పుగ కట్టెనుచూడు

## I వినండి - మాట్లాడండి

అ) పిచ్చుకలను చూశారా! పిచ్చుక వంటి పక్షుల పేర్లు చెప్పండి.

ఆ) పిచ్చుక గూడును ఎక్కడ కడుతుంది? ఎలా కడుతుంది?

SCERT TELANGANA

## II చదువండి

**అ) కింది వాక్యాలను, పదాలను గేయంలో గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.**

1) పిచ్చుక నేర్పుగ కట్టెను చూడు

2) ముచ్చటగా ఉన్నది చూడు

3) అదిగదిగో పిచ్చుక గూడు

4) గూడు, పిచ్చుక, చూడు, ముచ్చటగా

**ఆ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తించండి. స్పష్టంగా చదువండి.**

1) పిచుక – పిచ్చుక  2) ముచట – ముచ్చట

**ఇ) కింది పదాలను చదువండి. వీటిలో ద్విత్వాలు, సంయుక్తాలను వేరుచేసి పట్టికలో రాయండి.**

| | | | |
|---|---|---|---|
| మిర్చి | చర్చ | కుర్చీ | గచ్చు |
| లాల్చీ | పిచ్చుక | ఎచ్చట | ముచ్చట |
| పచ్చీసు | పల్చన | పెచ్చులు | ఏడ్పుట |
| నిచ్చెన | పచ్చిక | నాన్పుడు | కుచ్చులు |

| ద్విత్వాలు | సంయుక్తాలు |
|---|---|
| | |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఈ) కింది వాక్యాలను చదువండి. ' ్చ ' ఒత్తు పదాల కింద గీత గీయండి.

1) పచ్చని పచ్చికపై పిచ్చుక వాలింది.

2) మామిడికాయ పచ్చడి అందరికీ నచ్చుతుంది.

3) రామచిలుక ఆకుపచ్చగా ఉంటుంది.

4) వేసవి కాలంలో పుచ్చకాయ తినాలి.

5) సీత నిచ్చెన ఎక్కింది.

6) పామును చూడగానే ముచ్చెమటలు పట్టాయి.

7) ఉమ, రమ కచ్చకాయలు ఆడారు.

8) పచ్చిమిర్చి తింటే కారంగా ఉంటుంది.

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ' ్చ ' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చ | చా | చి | చీ | చు | చూ | చె | చే | చై | చొ | చో | చౌ | చం | చః |
| చ్చ | | | | | | | | | | | | | |

ఆ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లను రాయండి.

_______ _______ _______ _______

SCERT TELANGANA

ఇ) పట్టిక ఆధారంగా వాక్యాలను రాయండి.

| | | |
|---|---|---|
| హరి | పుచ్చకాయ | చూసింది |
| అరుణ | | తెచ్చాడు |
| అక్క | | కోసింది |

## IV సృజనాత్మకత

అ) కింది గేయాన్ని పొడిగించి రాయండి.

ఎండాకాలం వచ్చింది

ఎండలు బాగా తెచ్చింది

వాన కాలం వచ్చింది

SCERT TELANGANA



# 4. బుజ్జిమేక - (జ్జ)



బుజ్జిమేక బుజ్జిమేక ఏడికెళితివి?

బుజ్జి బుజ్జి పిల్లల ఆటకెళితిని

ఆటకెళితే బుజ్జిమేక ఏమిజరిగెను?

కాళ్ళకేమొ పిల్లలంతా గజ్జెకట్టిరి

గజ్జెకడితే బుజ్జిమేక ఏమిచేస్తివి?

గజ్జెలతో గంతులేస్తు ఇంటికెళితిని

SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి

అ) బుజ్జిమేక ఎక్కడికి వెళ్ళింది? ఏం జరిగింది?

ఆ) మీకు తెలిసిన పిల్లల ఆటల పేర్లు చెప్పండి.

## II చదువండి

అ) "బుజ్జి బుజ్జి పిల్లల ఆటకెళితిని" అనే వాక్యం గేయంలో ఎక్కడ ఉన్నదో గుర్తించండి.

ఆ) కింది పదాలను చదువండి. తేడాను గుర్తించండి.

| | |
|---|---|
| 1) బుజాయి – బుజ్జాయి | 2) బజీలు – బజ్జీలు |
| 3) గజెలు – గజ్జెలు | 4) దురనుడు – దుర్జనుడు |
| 5) సజనుడు – సజ్జనుడు | 6) మారాలము – మార్జాలము |

ఇ) కింది పదాలను తప్పులు లేకుండా ధారాళంగా చదువండి. వీటిలో వేరే అక్షరానికి 'జ' ఒత్తుగా వచ్చిన పదాలు ఏవి?

| | | | | |
|---|---|---|---|---|
| బుజ్జి | గుజ్జు | సజ్జ | గజ్జి | ఆర్జన |
| గజ్జెలు | మజ్జిగ | బుజ్జాయి | బజ్జీలు | గర్జించు |
| దౌర్జన్యం | విసర్జన | సజ్జనుడు | దుర్జనుడు | మార్జాలము |

ఈ) పదాలు జతపరిచి వాక్యాలు రాయండి.

| | |
|---|---|
| 1) పూల సజ్జలో | తోటలో ఉంది |
| 2) మజ్జిగను | పూలున్నాయి |
| 3) బుజ్జి | తాగాలి |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ' ్జ ' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| జ | జా | జి | జీ | జు | జూ | జె | జే | జై | జొ | జో | జౌ | జం | జః |
| జ్జ | | | | | | | | | | | | | |

ఆ) కింది వాక్యాలలో బొమ్మలకు బదులు పదం ఉంచి వాక్యాలు రాయండి.

1)  తోటలో మేయు చున్నది.

2) కాళ్ళ  ఘల్లు ఘల్లు మంటున్నవి.

3) బుజ్జాయి  తో గుడికి వెళ్తున్నది.

ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలను రాయండి.

| | | |
|---|---|---|
| జ్జి | బు | క |
| జ్జె | స | మే |
| లు | గ | జ్జ |

SCERT TELANGANA

ఈ) కింది పట్టిక ఆధారంగా వాక్యాలను రాయండి.

| | | |
|---|---|---|
| సీమ | గజ్జెలు | తాగింది |
| అరుణ | బజ్జీలు | తినింది / చేసింది |
| శాలిని | మజ్జిగ | కావాలంది |

ఉదా: సీమ మజ్జిగ తాగింది.

1) ______

2) ______

3) ______

4) ______

## IV సృజనాత్మకత

అ) కింది గేయాన్ని చదువండి. పొడిగించి రాయండి.

మిరపకాయ బజ్జీ

కారం కారం బజ్జీ

అరటికాయ బజ్జీ

______

______

______

______


______

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 5. చెట్టు - (ట్ట)



చిట్టికి ఆకలివేసింది
చెట్టుకు పండ్లను చూసింది
రాళ్ళతో పండును కొట్టింది
రాలిన పండును పట్టింది

## I వినండి - మాట్లాడండి

అ) మీకు తెలిసిన పండ్ల చెట్ల పేర్లు చెప్పండి.

ఆ) నీకు ఏ పండు అంటే ఇష్టం? ఎందుకు?

SCERT TELANGANA

## II చదువండి

**అ) కింది వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.**

1) చెట్టుకు పండ్లను చూసింది

2) రాలిన పండును పట్టింది

3) చిట్టికి ఆకలి వేసింది

**ఆ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తించండి. వాటిని స్పష్టంగా పలకండి.**

1) పుట – పుట్ట

2) పటిక – పట్టిక

3) ఒటు – ఒట్టు

**ఇ) కింది పదాలను ధారాళంగా చదువండి. పట్టికలో పూరించండి.**

| | | | | |
|---|---|---|---|---|
| గుట్ట | చిట్టా | గట్టి | కుట్టు | మట్టి |
| అట్టు | మెట్టు | చెట్టు | తట్ట | కష్టం |
| ఇష్టం | నష్టం | స్పష్టం | అష్టమి | పట్టిక |
| పొట్టేలు | చిట్టీలు | దుష్టులు | కట్టెలు | తేనెతెట్టు |

| 'ట' కు ' ట ' ఒత్తు వచ్చే పదాలు | ఇతర అక్షరానికి ' ట ' ఒత్తు వచ్చే పదాలు |
|---|---|
| | |

SCERT TELANGANA

ఈ) కింది వాక్యాలను చదువండి. తప్పు (✗), ఒప్పు (✓) లను గుర్తించండి.

1) మనం చిట్టి మొక్కను నాటాలి. ( )

2) చిట్టి మొక్కకు రోజూ నీరు పోయాలి. ( )

3) రోజూ పట్టుబట్టలే వేసుకోవాలి. ( )

4) దుష్టులతో స్నేహం చేయాలి. ( )


5) కష్టపడితే ఫలితం ఉంటుంది. ( )


## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ' ట ' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ట | టా | టి | టీ | టు | టూ | టె | టే | టై | టొ | టో | టౌ | టం | టః |
| ట్ట | | | | | | | | | | | | | |

ఆ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లను రాయండి.



____________ ____________ ____________ ____________

SCERT TELANGANA

ఇ) కింది పట్టిక ఆధారంగా వాక్యాలను రాయండి.

| | | |
|---|---|---|
| రమ | చెట్టు | ఎక్కింది |
| జలజ | బుట్ట | తెచ్చింది |
| సలీమా | చిట్టి మొక్క | నాటింది |

1) ______________________________

2) ______________________________

3) ______________________________

4) ______________________________

## IV సృజనాత్మకత

అ) మీకు నచ్చిన ఒక పండ్ల చెట్టు బొమ్మ గీయండి. రంగులు వేయండి.

SCERT TELANGANA



# 6. బుడ్డోడు - (డ్డ)



బుడ్డోడమ్మా బుడ్డోడు
లడ్డు కొరకు ఉరికాడు
జిడ్డుమీద కాలేసి
జర్రున అడ్డం పడ్డాడు
జారే చెడ్డీ పైకనుకుంటూ
విడ్డూరంగా లేచాడు

SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి

అ) బుడ్డోడు ఎందుకు కింద పడ్డాడు?

ఆ) మీరు ఎప్పుడైన కిందపడ్డ సందర్భాలున్నాయా? ఎప్పుడు? ఎక్కడ?

## II చదువండి

**అ) కింది పదాలు, వాక్యాలు గేయంలో గుర్తించండి. పదాలకు '◯' చుట్టండి. వాక్యాల కింద గీత గీయండి.**

1) లడ్డు కొరకు ఉరికాడు

2) జారే చెడ్డీ పైకనుకుంటూ

3) బుడ్డోడమ్మా బుడ్డోడు

4) లడ్డు, జిడ్డు, జర్రున, విడ్డూరంగా

**ఆ) కింది పదాలను చదువండి. గీతగీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తించండి. వాటిని స్పష్టంగా పలుకండి.**

1) గడపార – గడ్డపార

2) ఒడాణం – ఒడ్డాణం

3) గుడి – గుడ్డి

4) వడీ – వడ్డీ

5) గుడు – గుడ్డు

6) విడూరము – విడ్డూరము

**ఇ) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి. చదువండి.**

**( లడ్డు, గుడ్డు, కబడ్డీ, గొడ్డలి, బిడ్డ )**

1) పిల్లలు ______________ ఆడుకుంటారు.

2) శివ ______________ తో అడవికి వెళ్ళాడు.

3) కోడి ______________ ను పెట్టింది.

4) అమ్మ ______________ లు చేసింది.

5) ఊయలలో ______________ ఊగుతున్నది.

SCERT TELANGANA

ఈ) కింద ఇచ్చిన బొమ్మలను సరియైన పదాలతో జతపరచండి.



ఒడ్డాణం



లడ్డు



గుడ్డు



గడ్డి

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదవండి. కింది గడిలో ' ् ' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| డ | డా | డి | డీ | డు | డూ | డె | డే | డై | డొ | డో | డౌ | డం | డః |
| డ్డ | | | | | | | | | | | | | |

ఆ) కొన్ని ' ् ' ఒత్తు పదాలు రాయండి.

_______ _______ _______ _______ _______

ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో కొత్త పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| గ | డ్డీ | దు | గొ |
| డ్డె | డ్డం | క | లి |
| డ్డ | లు | డ్డి | ల |
| డ్డు | డ్డ | బి | గు |

_______ _______
_______ _______
_______ _______
_______ _______
_______ _______

SCERT TELANGANA

ఈ) కింది బొమ్మల పేర్లు రాయండి. వాటితో వాక్యాలు రాయండి.





______________ ______________





______________ ______________

ఉదా: పాప ఒడ్డాణం పెట్టుకుంది.

1) ____________________________________________

2) ____________________________________________

3) ____________________________________________

4) ____________________________________________

## IV సృజనాత్మకత

అ) కింది గేయాన్ని పొడిగించండి.

కావాలి కావాలి

ఆవుకు గడ్డి కావాలి

కావాలి కావాలి

SCERT TELANGANA

# 7. బత్తాయి పండు - (త్త)

పండు పండు బత్తాయి పండు
బత్తాయి పండు పచ్చగ నుండు
తియ్యగ పుల్లగ బత్తాయి పండు
ఆరోగ్యానికిది ఎంతో మెండు

SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి

అ) ఏయే పండ్లు ఏయే రంగుల్లో ఉంటాయి?

ఆ) తొక్క తీయకుండ తినే పండ్లు ఏవి?



## II చదువండి

**అ) కింది వాక్యాలను చదువండి. పాఠం ఆధారంగా వాక్యాల సంఖ్యను (   )లో రాయండి.**

1) పండు పండు బత్తాయి పండు. (   )

2) ఆరోగ్యానికిది ఎంతో మెండు. (   )

3) తియ్యగ పుల్లగ బత్తాయి పండు. (   )

4) బత్తాయి పండు పచ్చగ నుండు. (   )

**ఆ) గేయంలోని వాక్యాలలో '  ్త ' ఒత్తు గల పదాలకు '◯' చుట్టండి.**

**ఇ) కింది పదాలను చదువండి. '  ్త ' ఒత్తు ఉన్న అక్షరాల కింద గీత గీయండి. వాటిని స్పష్టంగా పలుకండి.**

| | | | |
|---|---|---|---|
| అత్త | కత్తి | భర్త | కొత్తది |
| భక్తి | చెత్త | విత్తం | అత్తరు |
| వత్తులు | గుప్తం | కత్తెర | రక్తం |
| సొత్తు | సప్తమి | విస్తరు | సత్తువ |

**ఈ) కింది పదాలను చదువండి. '  ్త ' ఒత్తు గల పదాల కింద '  ' గీయండి.**

| | | |
|---|---|---|
| 1) కుక్క | మొగ్గ | ఉమ్మెత్త |
| 2) మత్తడి | పిచ్చుక | నిచ్చెన |
| 3) గచ్చు | పొగడ్త | రక్తం |
| 4) సుల్తాను | కత్తెర | ఆప్తులు |

SCERT TELANGANA

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ' ్త ' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| త | తా | తి | తీ | తు | తూ | తె | తే | తై | తొ | తో | తౌ | తం | తః |
| త్త | | | | | | | | | | | | | |

ఆ) కింది బొమ్మల పేర్లు రాయండి.





ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో కొన్ని పదాలు ఏర్పడుతాయి. వాటిని రాయండి.

| | | | |
|---|---|---|---|
| కొ | త్తి | మీ | ర |
| త్త | అ | భ | క్తి |
| న | ల | కు | ము |
| ర్త | కి | డు | వి |

ఈ) కింది పదాలను జతపరచండి. వాటితో వాక్యాలను రాయండి.

| | |
|---|---|
| కొత్త | నడక |
| బత్తాయి | సీసా |
| నత్త | బుట్ట |
| చెత్త | బట్టలు |
| అత్తరు | పండు |

SCERT TELANGANA

ఉ) కింది బొమ్మలను చూసి వాక్యాలు రాయండి.



______________________________



______________________________



______________________________



______________________________

## IV సృజనాత్మకత

అ) కింది గేయాన్ని చదువండి. పొడిగించి రాయండి.

బత్తాయిపండు పుల్లగ నుండు

అరటి పండు ______________________

నేరేడు పండు ______________________

______________________________

______________________________

______________________________

______________________________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22


# 8. ఎద్దుల బండి - (ద్ద)

మామయ్య కట్టాడు ఎద్దుల బండి
జోరుమీద ఉన్నది ఎద్దుల బండి
హోరుగా పోతుంది ఎద్దుల బండి
చల్‌చల్‌మంటేను ఎద్దుల బండి
ఘల్ ఘల్ మంటుంది ఎద్దుల బండి
వేగంగ వెళుతుంది ఎద్దుల బండి

## I వినండి - మాట్లాడండి

అ) ఎద్దుల బండిని వేటికోసం వాడుతారు?

ఆ) ఎద్దుల బండిలో ప్రయాణం చేస్తారుకదా? అలాగే ఇంకా వేటిలో ప్రయాణం చేస్తారు?



SCERT TELANGANA

## II చదువండి

అ) కింది వాక్యాలు పాఠంలో ఎక్కడ ఉన్నవో చూడండి. గీత గీయండి.

1) మామయ్య కట్టాడు ఎద్దుల బండి

2) వేగంగా వెళుతుంది ఎద్దుల బండి

3) జోరు మీద ఉన్నది ఎద్దుల బండి

ఆ) పాఠంలో ' ద ' ఉన్న పదాల కింద గీత గీయండి.

ఇ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాల మధ్య తేడాను చెప్పండి.

గద - గద్ద        ముద - ముద్ద

ఈ) కింది పదాలను చదువండి. వాటిలో 'ద' గుణింతపు అక్షరాలకు ' ద ' ఒత్తు ఉన్న పదాలను, ఇతర పదాలను వేరుచేసి పట్టికలో రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| గద్ద | వద్దు | మొద్దు | చద్ది | మిద్దె |
| ఉర్దూ | కొద్దిగ | శబ్దం | ముద్దాయి | మద్దెల |
| బద్ధకం | శతాబ్దం | అర్ధకం | వాగ్దానం | దిద్దుబాటు |

| 'ద' గుణింతపు అక్షరాలకు ' ద ' ఒత్తు ఉన్న పదాలు | ఇతర హల్లులకు ' ద ' ఒత్తు ఉన్న పదాలు |
|---|---|
| | |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

**ఉ) కింది వాక్యాలను చదువండి. వీటిలో ' ్ద ' ఒత్తు పదాల కింద గీత గీయండి. వాటిని రాయండి.**

1) పెద్దల మాట చద్దిమూట. ( )

2) జయ అద్దంలో చూసి బొట్టు పెట్టుకుంది. ( )

3) శివ మద్దెల వాయించాడు. ( )

4) బెలూను పగలడంతో శబ్దం వచ్చింది. ( )

**ఊ) కింది పదాలను చదువండి. సరైన పదాన్ని గుర్తించండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1) | కొలబద | కొలబిద | కొలబద్ద | కొలబ్బద |
| 2) | మొదునిద్దుర | మొద్దునిద్దుర | మొద్దనిదుర | మొదునిదుర |
| 3) | దుదులు | దుద్దెలు | దుద్దిలు | దుద్దులు |
| 4) | ఎద్దు | ఎద్దె | ఎదు | ఎద్ది |

**ఎ) కింది పదాల వరుసను చూడండి. జతపరచి రాయండి.**

| | |
|---|---|
| చల్‌చల్ | చినుకులు |
| ఘల్‌ఘల్ | గంట |
| గణగణ | గుర్రం |
| టపటప | గజ్జెలు |


SCERT TELANGANA

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ' ద ' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ద | దా | ది | దీ | దు | దూ | దె | దే | దై | దొ | దో | దౌ | దం | దః |
| ద్ద | | | | | | | | | | | | | |

ఆ) కింది బొమ్మల పేర్లు రాయండి.




ఇ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.

1) ఎద్దు :
2) అద్దం :
3) పెద్దలు :
4) సుద్దముక్క :
5) పొద్దున :

## IV సృజనాత్మకత

అ) ఎద్దుల బండి చిత్రానికి రంగులు వేయండి. దాని గురించి రెండు వాక్యాలు రాయండి.



SCERT TELANGANA

# 9. చిన్నిపాపాయి - (న్న)



SCERT TELANGANA

చిన్ని పాపాయికి ఏమి కావాలి?
చిన్నారి పొన్నారి బొమ్మ కావాలి.
చిన్ని పాపాయికి ఏమి కావాలి?
చేతులకు చిన్న గాజులు కావాలి.

చిన్ని పాపాయికి ఏమి కావాలి?
కాళ్ళకేమో చిన్న గజ్జెలు కావాలి.
చిన్ని పాపాయికి ఏమి కావాలి?
చిన్న చిన్న కుచ్చుల గౌను కావాలి.

## I వినండి - మాట్లాడండి

అ) చిన్ని పాపాయి ఏమి కావాలని అడిగింది?

ఆ) ఎవరైనా నీకేమి కావాలని అడిగితే, నువ్వు ఏమేమి కావాలని అడుగుతావు?

## II చదువండి

**అ) గేయంలో ' ్న ' ఒత్తు ఉన్న పదాల కింద గీత గీయండి.**

**ఆ) కింది పదాలు తప్పులు లేకుండా చదువండి. ' ్న ' ఒత్తు ఉన్న అక్షరాలను '◯' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| అన్న | వెన్న | గిన్నె | జున్ను | కన్ను |
| మిన్ను | చిన్ని | పిన్ని | గిర్ని | అగ్ని |
| రత్నం | చిహ్నం | రాట్నం | పుణ్యం | స్నేహం |
| స్నానం | కన్నీరు | పన్నీరు | చిన్నారి | పొన్నారి |
| గన్నేరు | పున్నమి | ప్రయత్నం | విఘ్నేశుడు | గున్నమామిడి |

**ఇ) కింది అక్షరాలను కలుపుకుంటూ పదాలు రాయండి.**

దు, సు, నా, వె → న్న

______
______
______
______

ట, దు, వె, పె → న్ను

______
______
______
______

**ఈ) కింది వాక్యాలలో కొన్ని అక్షరాలకు ఒత్తులు లేవు. సరైన ఒత్తులు చేర్చి చదువండి.**

1) సనాయి పాట ఎంతో మధురం.

2) గినెలో పాలు ఉనాయి.

3) వెన తిన చిన వాడు.

4) కన వారిని ఎనడు మరువకు.

5) ఇంటికి సునం వేశారు.

SCERT TELANGANA

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదవండి. కింది గడిలో ' ్న ' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| న | నా | ని | నీ | ను | నూ | నె | నే | నై | నొ | నో | నౌ | నం | నః |
| న్న | | | | | | | | | | | | | |

ఉదా: అన్న చిన్నారి

______ ______ ______ ______

______ ______ ______ ______

______ ______ ______ ______

ఆ) కింది గళ్ళలోని అక్షరాలతో కొన్ని పదాలు ఏర్పడుతాయి. వాటిని రాయండి.

| | | | |
|---|---|---|---|
| పి | న్నీ | గ్గ | క్క |
| అ | ం | ప | జు |
| మ | రు | లు | న్ను |
| ట్టి | త్త | న్నీ | క |

______ ______

______ ______

______ ______

______ ______

______ ______

ఇ) బొమ్మలకు బదులుగా పదాలతో వాక్యాలను చదవండి. రాయండి.

1) గాంధీతాత  తో నూలు వడికాడు.

______________________________

2) చేనులో  పంట వేశారు.

______________________________

SCERT TELANGANA

3) రంగన్న  వాయిస్తున్నాడు.

______________________________

4) పాపాయికి అమ్మ  చేయిస్తున్నది.

______________________________

### ఈ) కింది పదాలకు ఒత్తులు చేర్చి, ఆ పదాలతో వాక్యాలు రాయండి.

1) చకని : చక్కని : అమ్మ నాకు చక్కని బట్టలు వేసింది.

2) గనేరు పూలు : ______________________________

3) సానం : ______________________________

4) సేహం : ______________________________

5) అనం : ______________________________

## IV సృజనాత్మకత

### అ) కింది గేయాన్ని చదువండి. పొడిగించి రాయండి.

చిన్నారి చిన్నికి ఏమి కావాలి?

చిన్నారి చిన్నికి పట్టులంగా కావాలి.

చిన్నారి చిన్నికి ఏమి కావాలి?

______________________________

______________________________

______________________________

______________________________


______________________________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 10. కప్ప - (ప్ప)



SCERT TELANGANA

కప్ప ఒకటి చెరువొడ్డున దప్పుగొట్టెను
చిన్న పెద్ద కప్పలన్ని వరుసగట్టెను
వానతల్లి రాకుంటే ముప్పుతప్పదంటు
నిప్పులాంటి నిజంబొకటి బయటపెట్టెను
మనిషిచేయు తప్పులను ఎత్తిచూపెను
ప్రకృతిని కాపాడమనుచు చెప్పినడిచెను

## I వినండి - మాట్లాడండి

అ) కప్ప ఏమని చెప్పింది?

ఆ) వానలు పడకుంటే ఏం చేస్తారు?

## II చదువండి

**అ) ' ్ప ' ఒత్తులున్న పదాలను గేయంలో గుర్తించి '◯' చుట్టండి.**

**ఆ) కింది పదాలను చదువండి. వీటిని సరిగ్గా రాస్తే పాఠంలోని గేయ పాదాలవుతాయి. సరిగ్గా రాయండి.**

1) తప్పుదంటు, వానతల్లి, ముప్పు, రాకుంటే

_______________________________

2) ప్రకృతిని, చెప్పినడిచెను, కాపాడమనుచు

_______________________________

3) కప్పలన్ని, చిన్న పెద్ద, వరుస గట్టెను.

_______________________________

**ఇ) కింది పదాలను చదువండి. వీటిని సరిగ్గా రాస్తే పాఠంలోని గేయ పాదాలవుతాయి. సరిగ్గా రాయండి.**

1) రెప – రెప్ప
2) అపడం – అప్పడం
3) కప – కప్ప
4) చిప – చిప్ప
5) గొప – గొప్ప
6) చెపు – చెప్పు

**ఈ) కింది పదాలను చదువండి. వీటిలో ' ్ప ' ఒత్తు ఉన్న పదాలకు '◯' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| కప్ప | నత్త | అప్పు | అక్క | పుట్ట |
| అత్త | రెప్ప | రెక్క | నొప్పి | చెట్టు |
| దగ్గు | మొగ్గ | వెన్న | అన్న | చిన్న |
| బుగ్గ | బుట్ట | బజ్జి | నిచ్చెన | తుప్పు |
| ఉప్పెన | తప్పెట | ఉత్తరం | రచ్చబండ | పుచ్చకాయ |

SCERT TELANGANA

ఉ) కింది వాక్యాలను చదువండి. తప్పు (✗), ఒప్పు (✓) లను గుర్తించండి.

1) ఇతరుల తప్పులు ఎత్తి చూపకు. ( )

2) అబద్ధాలు చెప్పకూడదు. ( )

3) చేతులకు చెప్పులు వేసుకోవాలి. ( )

4) నిప్పుతో ఆడకూడదు. ( )

5) అప్పులేనివాడు అధిక సంపన్నుడు. ( )

ఊ) సంబంధంలేని వాటికి '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1) | పుస్తకాలు | పెన్నులు | పెన్సిలు | చెప్పులు |
| 2) | అప్పడం | పప్పు | ఉప్పు | కర్పూరం |
| 3) | కన్ను | ముక్కు | రెప్ప | అద్దం |

ఎ) కింది అక్షరాలను కలుపుకుంటూ పదాలు రాయండి.

కు, చి, మొ, తె → ప్ప
______
______
______
______

క, చె, ము, త → ప్పు
______
______
______
______

SCERT TELANGANA

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో '్ప' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప | పా | పి | పీ | పు | పూ | పె | పే | పై | పొ | పో | పౌ | పం | పః |
| ప్ప | | | | | | | | | | | | | |


## ఆ) బొమ్మలకు బదులుగా పదాలతో వాక్యాలు చదువండి. రాయండి.

1)  బెకబెక అంటుంది.

______________________________

2) నాన్న  కొన్నాడు.

______________________________

3) జయ  పెట్టింది.

______________________________


4) రాము  తిన్నాడు.

______________________________

5)  పై పిట్టలు ఉన్నాయి.

______________________________

## ఇ) రకరకాల పప్పుల పేర్లు రాయండి.




కంది పప్పు
______________________________
______________________________
______________________________
______________________________
______________________________
______________________________

## IV సృజనాత్మకత

## అ) కాగితంతో నీకు నచ్చిన బొమ్మను తయారుచేసి దాని గురించి రెండు వాక్యాలు రాయండి.

______________________________

______________________________

SCERT TELANGANA

# 11. మబ్బులు - (బ్బ)

మబ్బులు మబ్బులు మబ్బులు
ఆకాశంలో కారు మబ్బులు
పరుగులు తీసే నల్లమబ్బులు
కడలి నీళ్ళను తాగే మబ్బులు
కమ్ముకువచ్చే కారుమబ్బులు
టపటప వానై కురిసే మబ్బులు

## I వినండి - మాట్లాడండి

అ) మీకు తెలిసిన వాన పాటలు పాడండి.

ఆ) ఆకాశంలో మబ్బులు చూస్తే మీకేమనిపిస్తుంది?



SCERT TELANGANA

## II చదువండి

అ) గేయంలో బ – ‘ ్బ ’ ఒత్తు గల అక్షరాలకు ‘◯’ చుట్టండి.

ఆ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలలోని తేడాను గుర్తిస్తూ చదువండి.

అబల – కొబ్బరి

బాబాయి – అబ్బాయి

ఊబి – గబ్బిలం

బాలుడు – డబ్బా

బోడిగుండు – అబ్బో

గాబు – గబ్బు

ఇ) కింది పదాలను చదువండి. బ – ‘ ్బ ’ ఒత్తు ఉన్న అక్షరాలకు ‘◯’ చుట్టండి.


| | | | |
|---|---|---|---|
| దిబ్బ | ఉబ్బు | డబ్బా | మబ్బు |
| సబ్బు | జబ్బు | డబ్బు | కొబ్బరి |
| రిబ్బను | బొబ్బలు | అబ్బాయి | దెబ్బలు |
| బెబ్బులి | బొబ్బిలి | బొబ్బట్లు | నిబ్బరం |
| ఉబ్బసం | గబ్బిలం | వడదెబ్బ | అబ్బురం |

SCERT TELANGANA

ఈ) ఇప్పటి వరకు బ - 'బ' ఒత్తు వచ్చిన పదాలను చదివారు కదా! ఇప్పుడు 'బ' ఒత్తు వేరే అక్షరాలకు వచ్చిన పదాలను చదువండి.

| | | |
|---|---|---|
| షర్బతు | అక్బరు | దర్బారు |
| బీర్బల్ | మల్బరి | నిర్భయం |
| దుర్భిక్షం | దౌర్భాగ్యుడు | కర్బూజ పండు |

ఉ) కింద ఇచ్చిన బొమ్మలకు సరియైన పదాలతో జతపరచండి.




డబ్బు



కొబ్బరికాయ



గబ్బిలం



అబ్బాయి

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో 'బ' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| బ | బా | బి | బీ | బు | బూ | బె | బే | బై | బొ | బో | బౌ | బం | బః |
| బ్బ | | | | | | | | | | | | | |

SCERT TELANGANA

ఆ) కింది పదాలలో గీతగీసిన అక్షరానికి ఉండవలసిన ఒత్తును చేర్చి పదం తిరిగి రాయండి.

1) స<u>బు</u> బిళ్ళ ____________

2) బె<u>బు</u>లి ____________

3) రు<u>బు</u>రోలు ____________

4) రి<u>బ</u>ను ____________

5) డ<u>బా</u> ____________

ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలను రాయండి.

| | | |
|---|---|---|
| బె | మ | న |
| జ | బ్బు | స |
| ద | డ | లి |

____________ ____________

____________ ____________

____________ ____________

____________ ____________

____________ ____________

ఈ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

1) మబ్బులు : ____________

2) ఆకాశం : ____________

3) చక చక : ____________

4) వాన : ____________

## IV సృజనాత్మకత

అ) వాన పడ్డప్పుడు పడవలు తయారుచేసి నీటిలో వదులుతారు కదా! ఆ పడవ బొమ్మను గీయండి. రంగులు వేయండి. కాగితంతో కూడా పడవను తయారుచేసి ప్రదర్శించండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 12. భలేబొమ్మ - (మ్మ)


బొమ్మవేశానమ్మ బొమ్మవేశాను
బుంగమూతీ బావ బొమ్మవేశాను
తొర్రిపళ్ళూ మరి బుర్రమీసాలు

పిల్లి కళ్ళూ మరియు పెద్ద చెక్కిళ్ళు
టెంకాయ కొసజుట్టు వంకాయముక్కు
పెద్దగుమ్మడిపండు ముద్దైన బొజ్జ

## I వినండి - మాట్లాడండి

అ) మీరు ఏఏ బొమ్మలతో ఆటలు ఆడుతారు?

ఆ) మీరు ఏమేమి బొమ్మలు గీసారు? వాటి గురించి చెప్పండి?




SCERT TELANGANA

## II చదువండి

**అ) కింది పదాలను చదువండి. గేయంలో అవి ఎక్కడ ఉన్నవో గుర్తించి వాటి కింద గీత గీయండి.**

1) బొమ్మ వేశాను
2) గుమ్మడి పండు
3) వంకాయ ముక్కు
4) తొగ్రిపళ్ళు

**ఆ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తిస్తూ చదువండి.**

1) అమ – అమ్మ
2) తుమ – తుమ్మ
3) తముడు – తమ్ముడు
4) బతుకమ – బతుకమ్మ

**ఇ) కింది పదాలను చదువండి. '్మ' ఒత్తు ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.**

| | | | |
|---|---|---|---|
| కొమ్మ | కొమ్ము | తొమ్మిది | గుమ్మి |
| సొమ్ము | కమ్మని | తుమ్మెద | అమ్మాయి |
| తమ్ముడు | కమ్మలు | గుమ్మడి | కుమ్మరి |
| గుమ్మం | నిమ్మకాయ | జమ్మిచెట్టు | తుమ్మచెట్టు |

**ఈ) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి. చదువండి.**

**( అమ్మమ్మ, బతుకమ్మ, కొమ్మ, నిమ్మకాయ )**

1) చెట్టు ____________ మీద చిలుక ఉంది.
2) అమ్మకు అమ్మను ____________ అంటారు.
3) గుమ్మడి పూలు, గునుగుపూలు తెచ్చి ____________ ను పేర్చారు.
4) రజని ____________ తో చేసిన పులిహోర తిన్నది.

SCERT TELANGANA

ఉ) కింది పదాలను చదువండి వేరే హల్లులకు ‘ ్మ ’ ఒత్తు వచ్చే పదాల కింద గీత గీయండి.

| | | |
|---|---|---|
| పద్మ | బొమ్మ | ఉప్మా |
| ధర్మం | చర్మం | అమ్మమ్మ |
| రెమ్మలు | ఊర్మిళ | నిర్మల |
| సన్మానం | విస్మయం | చార్మినార్ |

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ‘ ్మ ’ ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మ | మా | మి | మీ | ము | మూ | మె | మే | మై | మొ | మో | మౌ | మం | మః |
| మ్మ | | | | | | | | | | | | | |

ఆ) బొమ్మలకు పేర్లు రాయండి.

 ____________________

 ____________________

 ____________________

 ____________________

 ____________________

 ____________________

SCERT TELANGANA

ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో కొన్ని పదాలు ఏర్పడుతాయి. వాటిని రాయండి.

| | | | |
|---|---|---|---|
| చె | ట్టు | దా | ల |
| బొ | మ్మ | ని | డ్డు |
| అ | మ్మ | మ్మ | తు |
| న | క్క | చె | ప్పు |

______________
______________
______________
______________
______________
______________

ఈ) కింది పదాలతో వాక్యాలను రాయండి.

1) గుమ్మడి కాయ: ______________________________

2) తుమ్మెద : ______________________________


## IV సృజనాత్మకత

అ) కింది బొమ్మను చూడండి. దానికి రంగులు వేయండి. పేరు రాయండి.



SCERT TELANGANA

# 13. బియ్యం - (య్య)



బియ్యం సంచీ విప్పింది
గిన్నెలో బియ్యం పోసింది
నీటితో బియ్యం కడిగింది
పొయ్యిమీద పెట్టింది
మెతుకు పట్టి చూసింది
అందరికన్నం పెట్టింది

## I వినండి - మాట్లాడండి

అ) అన్నం ఎలా వండుతారు?

ఆ) బియ్యంతో ఇంకా ఏమేమి చేస్తారు?

SCERT TELANGANA

## II చదువండి

అ) కింది పదాలను చదువండి. గేయంలో అవి ఎక్కడ ఉన్నవో గుర్తించి వాటి కింద గీత గీయండి.

| | |
|---|---|
| గిన్నె | బియ్యం |
| అన్నం | పొయ్యి |

ఆ) కింది పదాలను చదువండి. ' ్య ' ఒత్తు ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| వియ్యం | నెయ్యి | రమ్య | సభ్యత |
| వ్యాధి | చెయ్యి | భవ్య | లభ్యత |
| కయ్యం | వెయ్యి | ఆర్య | ఐక్యత |

ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలలో తేడాలు గుర్తిస్తూ చదువండి.

| | |
|---|---|
| 1) అయ్య – అయ | 2) కొయ్య – కొయ |
| 3) నుయ్యి – నుయి | 4) బయ్యారం – బయారం |
| 5) ఉయ్యూరు – ఉయూరు | 6) హాస్యం – హాసం |
| 7) దాస్యం – దాసం | 8) లాస్యం – లాసం |
| 9) సత్యం – సతం | 10) న్యాయం – నాయం |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ' ్య ' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| య | యా | యి | యీ | యు | యూ | యె | యే | యై | యొ | యో | యౌ | యం | యః |
| య్య | | | | | | | | | | | | | |

ఆ) బొమ్మకు తగిన పదాలతో వాక్యాలు రాయండి.

1) కుడి  తో అన్నం తింటాం.


______________________________

2)  లో పాప పడుకుంది.

______________________________

3) కట్టెల  ని మట్టితో చేస్తారు.

______________________________

4) రజని  చక్కగా చేస్తుంది.

______________________________

ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో వచ్చే పదాలు రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| స | య్యా | ట | వె | య్యి | ల |
| వా | ఉ | య్యూ | రు | మ | భ్యా |
| యి | జ | గ | ద్యం | క | సం |
| ద్యం | హ | ఉ | య్యా | ల | కొ |
| ళ | పు | ణ్యం | ర | అ | య్య |
| ప | ద్వం | రు | వ్యా | పా | రం |

______________ ______________
______________ ______________
______________ ______________
______________ ______________
______________ ______________
______________ ______________

SCERT TELANGANA

ఈ) కింది పదాలను జతపరచండి. వాటితో వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| పాప | ఆరోగ్యం | ఉదా: పాప ఉయ్యాలలో పండుకొన్నది. |
| బ్యాంకు | ఉయ్యాల | ______________ |
| పులిహోర | పాయసం | ______________ |
| నడక | బట్టలు | ______________ |
| చిలుక్కొయ్య | డబ్బులు | ______________ |
| సేమ్యా | నైవేద్యం | ______________ |

ఉ) కింద ఇవ్వబడిన రుచులకు తగిన వాటిని రాయండి.

1) కొబ్బరి లడ్డు తియ్యన తియ్యన  4) ______________ ఒగరు ఒగరు

2) చెరుకురసం ______________  5) ______________ చేదు చేదు

3) ______________ పుల్ల పుల్లగ  6) ______________ కారం కారం

## IV సృజనాత్మకత

అ) కింది గేయాన్ని చదవండి. పొడిగించి రాయండి.

ఈ రోజు మా బడిలో ఉయ్యాలో
మొక్కల పండుగ ఉయ్యాలో
మొక్కలెన్నో వచ్చాయి ఉయ్యాలో
______________ ఉయ్యాలో
______________ ఉయ్యాలో
______________ ఉయ్యాలో
______________ ఉయ్యాలో

SCERT TELANGANA




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# 14. గుర్రం - (్ర)

చల్ చల్ గుర్రం చలాకి గుర్రం
టకటక టకటక పరుగిడు గుర్రం
రాజును బంటును మోసే గుర్రం
కొండలు కోనలు సాగే గుర్రం
వాగులు వంకలు దాటే గుర్రం
పరుగుకు పరుగును నేర్పే గుర్రం



## I వినండి - మాట్లాడండి

అ) గుర్రంలాగా వేగంగా పరుగెత్తేవి ఏవి?

ఆ) మీరు ఆడుకునేటప్పుడు పాడే పాటలు ఏవి?

SCERT TELANGANA

## II చదువండి

అ) గేయంలో 'రాజు బంటు' వంటి జంట పదాలున్నాయి. వాటిని గుర్తించి వాటి కింద గీత గీయండి.

ఆ) కింది పదాలను చదువండి. 'ర' ఒత్తు ( ' ్ర ' ) గల అక్షరం కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| కద్ర | యాత్ర | శ్రమ | చక్రం |
| శుభ్రం | చిత్రం | క్రమం | శత్రువు |
| ప్రతిభ | తొర్రూరు | నమ్రత | ప్రవర్తన |
| ప్రసంగం | ప్రపంచం | ప్రతిరోజు | సంప్రదాయం |

ఇ) కింది వాక్యాలను చదువండి. వీటిలో ' ్ర ' ఒత్తు పదాల కింద గీత గీయండి. వాటిని రాయండి.

1) మనం ప్రతిరోజు బడికి పోవాలి. ______________

2) క్రమశిక్షణను పాటించాలి. ______________

3) వరుసక్రమంలో వెళ్ళాలి. ______________

4) మన సంప్రదాయాలు చాలా గొప్పవి. ______________

5) బుర్రుపిట్ట తుర్రుమని ఎగిరిపోయింది. ______________

SCERT TELANGANA

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ' ్ర ' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ర | రా | రి | రీ | రు | రూ | రె | రే | రై | రొ | రో | రౌ | రం | రః |
| ్ర | | | | | | | | | | | | | |

ఆ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.

1) కర్ర : ____________________

2) చక్రం : ____________________

3) మిత్రుడు : ____________________

ఇ) కింది బొమ్మలను చూసి వాటి పేర్లు రాయండి.



____________________



____________________



____________________



____________________

SCERT TELANGANA

ఉ) కింది బొమ్మలను చూసి వాక్యాలు రాయండి.







## IV సృజనాత్మకత

అ) కింది గేయాన్ని చదువండి. పొడిగించి రాయండి.

కుంకుమ పువ్వు ఎఱ్ఱన

మందారం ____________

____________ ఎఱ్ఱన

____________

____________

____________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 15. పిల్లలం - (ల్ల)

కిలకిలమను పిల్లలం తొలకరి చిరుజల్లులం
అల్లరితో ఎల్లరిని అలరించే పిల్లలం
తెలుగుతల్లి తోటలోని అందమైన పువ్వులం
జగమంతా పరిమళాలు పంచునట్టి పువ్వులం

## I వినండి - మాట్లాడండి

అ) మంచి వాసనను ఇచ్చేవి ఏవి?

ఆ) తోటలో ఏమేమి ఉంటాయి? తోటకు వెళ్తే ఏం చేస్తారు?



SCERT TELANGANA

## II చదువండి

**అ) కింది పదాలను చదువండి. పాఠంలో ఇవి ఎక్కడ ఉన్నవో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.**

1) పిల్లలం 2) చిరుజల్లులం

3) అల్లరి 4) తెలుగుతల్లి

**ఆ) కింది పదాలను తప్పులు లేకుండా చదువండి.**

| | | | |
|---|---|---|---|
| పల్లె | పిల్లి | ముల్లు | అల్లం |
| బెల్లం | చిల్లర | జాబిల్లి | పల్లీలు |
| చెల్లెలు | ఎల్లుండి | మల్లెపూలు | ఇల్లు |

**ఇ) కింది పదాలను చదువండి. 'ల' కు ' ్ల ' ఒత్తు వచ్చే పదాలు చదివారు కదా! ఇప్పుడు వేరే అక్షరాలకు ' ్ల ' ఉన్న పదాలను చదువండి. వీటిలో ' ్ల ' ఒత్తు ఏఏ అక్షరాలకు వచ్చిందో చెప్పండి.**

| | | | |
|---|---|---|---|
| చెట్లు | ఇడ్లీ | గుడ్లు | వడ్లు |
| ముస్లిం | విప్లవం | ఇంగ్లీషు | పొట్లకాయ |
| కట్లపాము | పండ్లు | గుడ్లగూబ | ఆహ్లాదం |

**ఈ) కింది పదాలను జతపరచండి. వాటితో వాక్యాలు రాయండి.**

| | | |
|---|---|---|
| వాన | వెన్నెల | ఉదా : చల్లని వెన్నెల |
| మల్లె | పిల్లి | ________________ |
| బెల్లం | జల్లు | ________________ |
| నల్ల | మొగ్గ | ________________ |
| చల్లని | లడ్డు | ________________ |

SCERT TELANGANA

ఉ) కింది వాక్యాలను చదువండి. ఖాళీలలో సరైనపదాన్ని రాయండి.

1) యాదాద్రిలో ______________ లడ్డూలు ఇచ్చారు. (అల్లం, బెల్లం)

2) కన్న ______________ దైవంతో సమానం (తల్లి, ఉల్లి)

3) అమ్మ ______________ తో పచ్చడి చేసింది. (కట్లకాయ, పొట్లకాయ)

4) పొలంలో ______________ పండినవి. (వడ్లు, ఎడ్లు)




5) బండికి రెండు ______________ ఉన్నవి. (ఎడ్లు, గుడ్లు)

## III రాయండి



అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ' ్ల ' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ల | లా | లి | లీ | లు | లూ | లె | లే | లై | లొ | లో | లౌ | లం | లః |
| ల్ల | | | | | | | | | | | | | |


ఆ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లను రాయండి.

______ ______ ______ ______

______ ______ ______ ______

______ ______ ______ ______

SCERT TELANGANA

ఇ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

1) ఉల్లిగడ్డ : ______

2) మల్లెపూవు : ______

3) పుల్లగ : ______

4) చెల్లెలు : ______

## IV సృజనాత్మకత

అ) కింది బొమ్మకు రంగులు వేయండి. చిన్న గేయాన్ని పొడిగించండి.



SCERT TELANGANA

ఇదే ఇదే మా ఇల్లు

______ మా ఇల్లు

______ మా ఇల్లు

______ మా ఇల్లు

# 16. మువ్వ - (వ్వ)



ఘల్లు ఘల్లుమని మోగే
మువ్వలు అందం
రివ్వు రివ్వుమని సాగే
గువ్వలు అందం
పరిమళాలు వెదజల్లే
పువ్వులు అందం
పాలబుగ్గల పాపాయి
నవ్వులు అందం

## I వినండి - మాట్లాడండి

అ) గేయంలో ఏమేమి అందంగా ఉంటాయని చెప్పారు?

ఆ) మీకు ఏవి అందంగా కనిపిస్తాయి?

SCERT TELANGANA

## II చదువండి

అ) పాఠంలో ' ్వ ' ఒత్తు ఉన్న పదాలకు '◯' చుట్టండి.

ఆ) కింది పదాలలో తేడాను గుర్తిస్తూ చదువండి.

| | |
|---|---|
| 1) అవ - అవ్వ | 2) దివె - దివ్వె |
| 3) నువు - నువ్వు | 4) కొవు - కొవ్వు |
| 5) రవ - రవ్వ | 6) కవం - కవ్వం |
| 7) మువలు - మువ్వలు | 8) నువులు - నువ్వులు |
| 9) తువాలు - తువ్వాలు | 10) పువులు - పువ్వులు |

ఇ) కింది పదాలను చదువండి. ' ్వ ' ఒత్తు ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| తవ్వ | బువ్వ | రవ్వ | కొవ్వు |
| నవ్వు | పువ్వు | కవ్వం | దువ్వెన |
| సవ్వడి | కవ్వింపు | తారాజువ్వ | గువ్వల జంట |

ఈ) కింది పదాలను జతపరచండి.

| | |
|---|---|
| తారా | దండ |
| మువ్వల | జువ్వ |
| పువ్వుల | సవ్వడి |
| గువ్వల | హారం |
| ఇనుప | జంట |
| రవ్వల | చువ్వ |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

ఉ) అక్షరాలను కలిపి చదువండి. ఆ పదాలను ఖాళీలలో రాయండి.

| | | |
|---|---|---|
| అ, బు, గ, ము, త | → వ్వ | 1) ______ 2) ______ 3) ______ 4) ______ 5) ______ |
| పు, కొ, న, ను, కె | → వ్వ | 1) ______ 2) ______ 3) ______ 4) ______ 5) ______ |

ఊ) కింది వాక్యాలలో ' ్వ ' ఒత్తు వచ్చిన పదాలను రాయండి.

1) అవ్వ బువ్వ వండిది. ______

2) గువ్వలు రివ్వున ఎగిరాయి. ______

3) పువ్వులు చూసి పాప నవ్వింది. ______

4) సీత కెవ్వుమని అరిచింది. ______

5) తాత నువ్వుల చేనుకు పోయాడు. ______

ఎ) కింది పదాలను జాగ్రత్తగా పరిశీలించి చదువండి. ' ్వ ' ఒత్తు ఉన్న అక్షరాలను స్పష్టంగా పలుకండి.

| | | | | |
|---|---|---|---|---|
| ధ్వని | హల్వ | జ్వరం | పర్వం | గర్వం |
| తత్వం | పక్వం | అశ్వం | స్వామీజి | పట్వారి |
| స్వాగతం | అన్వేషణ | పర్వదినం | బిల్వపత్రం | నిల్వచేయు |

## III రాయండి

అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ' ్వ ' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| వ | వా | వి | వీ | వు | వూ | వె | వే | వై | వొ | వో | వౌ | వం | వః |
| వ్వ | | | | | | | | | | | | | |

SCERT TELANGANA

ఆ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లను రాయండి.

________ ________ ________ ________

ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో కొన్ని పదాలు ఏర్పడుతాయి. వాటిని రాయండి.

| | | | |
|---|---|---|---|
| అ | బు | చు | ర |
| వ్వె | వ్వ | వ్వు | లు |
| గు | త | ము | పు |
| దు | కొ | ను | న |

ఉదా : అవ్వ ________

________ ________

________ ________

________ ________

________ ________

________ ________

ఈ) గీత గీసిన పదాలలో లోపించిన ఒత్తును చేర్చి సరైన వాక్యాలు రాయండి.

1) పాప నవితే అందంగా ఉన్నది. ________
2) అత్త రవలడ్డు చేసింది. ________
3) మువలు ఘల్లుఘల్లుమన్నాయి. ________
4) తోటలో పువులు విరగబూసాయి. ________
5) తారాజువ ప్రకాశిస్తున్నది. ________

## IV సృజనాత్మకత

ఆ) కింది గేయాన్ని పొడిగించి రాయండి.

ఇంటికి అందం ఇల్లాలు

బడికి అందం పిల్లలు

గుడికి అందం ________


ఊరికి అందం ________

________

________

SCERT TELANGANA

# 17. ఇంద్రధనుస్సు - (స్స)



ఆకాశంలో ఇంద్రధనుస్సు
అందాలొలికే ఇంద్రధనుస్సు
ఎండలో వాన కురుస్తువుంటే
కనిపించునులే ఇంద్రధనుస్సు
ఏడు రంగులు ఇంపుగ విరిసిన
ఎంతో చక్కని ఇంద్రధనుస్సు

## I వినండి - మాట్లాడండి

అ) ఆకాశంలో ఏమేమి కనిపిస్తాయి?

ఆ) మీరు ఎప్పుడైనా ఇంద్రధనుస్సును చూశారా? అప్పుడేమి చేశారో చెప్పండి.

SCERT TELANGANA

## II చదువండి

**అ) కింది వాక్యాలు పాఠంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి.**

1) ఏడు రంగులు ఇంపుగ విరిసిన

2) ఆకాశంలో ఇంద్రధనుస్సు

3) కనిపించును ఇంద్రధనుస్సు

4) ఎంతో చక్కని ఇంద్రధనుస్సు

**ఆ) పాఠం ఆధారంగా కింది వాక్యాలను తప్పు, ఒప్పులుగా గుర్తించండి.**

1) ఇంద్రధనుస్సులో మూడు రంగులు ఉంటాయి. (     )

2) ఆకాశంలో ఇంద్రధనుస్సు ఉంటుంది. (     )

3) ఎండ బాగా ఉన్నప్పుడు ఇంద్రధనుస్సు కనిపిస్తుంది. (     )

4) ఇంద్రధనుస్సు అందంగా ఉంటుంది. (     )

**ఇ) కింది పదాలను చదువండి. ' ్స ' ఒత్తు అక్షరాలకు '◯' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| లెస్స | బస్సు | శిరస్సు | మనస్సు | చికిత్స |
| తేజస్సు | సదస్సు | అస్సాం | సరస్సు | అప్సరస |
| మేధస్సు | వయస్సు | ఉత్సవం | సంవత్సరం | కస్సుబుస్సు |

SCERT TELANGANA

**ఈ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాలను స్పష్టంగా పలుకండి. వాటికి ఏ ఒత్తులు ఉన్నవో చెప్పండి.**

| | | | |
|---|---|---|---|
| నిశ్శబ్దం | ఘర్షణ | మహర్షి | దుశ్శకునం |
| దుశ్శాసనుడు | నిశ్శేషం | మనశ్శాంతి | తపశ్శక్తి |
| దర్శకుడు | ప్రదర్శన | నిదర్శనం | ఆదర్శం |
| దర్శనం | పరామర్శ | స్పర్శ | దూరదర్శిని |
| వర్షం | హర్షం | ఆకర్షణ | కర్షకుడు |

**ఉ) కింది పదాలను జతపరచండి. వాటితో వాక్యాలు రాయండి.**

| | | |
|---|---|---|
| ఉషస్సు | కిరీటం ఉన్నది | ______ |
| ఋషి | శివధనుస్సు విరిచాడు | ______ |
| రాముడు | తపస్సు చేస్తున్నాడు | ______ |
| సరస్సులో | ఎంతో అందమైనది | ______ |
| శిరస్సుపై | కమలాలు ఉన్నాయి | ______ |

**ఊ) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి. చదువండి.**

( వర్షం, ప్రదర్శన, దర్శనం, నిశ్శబ్దం )

1) నాకు ______ అంటే ఇష్టం.

2) మేము యాదగిరి నరసింహస్వామిని ______ చేసుకున్నాము.

3) పిల్లల నాటక ______ చాలా బాగుంది.

4) పెద్దవారు మాట్లాడుతున్నప్పుడు ______ గా ఉండాలి.

SCERT TELANGANA

## III రాయండి

**అ) కింది గుణింతాన్ని చదువండి. కింది గడిలో ' ్స ' ఒత్తు చేర్చి రాయండి.**

| స | సా | సి | సీ | సు | సూ | సె | సే | సై | సొ | సో | సౌ | సం | సః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| స్స | | | | | | | | | | | | | |

**ఆ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లను రాయండి.**

______ ______ ______ ______

**ఇ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

1) సంవత్సరం ______

2) బస్సు ______

3) ధనుస్సు ______

## IV సృజనాత్మకత

**అ) కింది గేయాన్ని పొడిగించి రాయండి.**

పూవులోయ్ పూవులు

అందమైన పూవులు

______

______

______

______


______

SCERT TELANGANA

# 18. పొడుపు కథలు

పొట్టి వానికి పుట్టెడు అంగీలు





అరచేతికి అరవై తూట్లు

ఇంటికి కాపలా కాస్తుంది కాని కుక్క కాదు.
పట్టుకొని వేలాడుతుంది కాని పండుకాదు.





కిటకిట తలుపులు కిటారి తలుపులు
ఎప్పుడు మూసిన చప్పుడు కావు

పైనొక పలక కిందొక పలక
పలకల నడుమ వలపల గిలక





నేలనాకి మూల కూర్చుంటుంది.

SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి

అ) ఒకరు పొడుపు కథ చెబితే ఇంకొకరు జవాబు చెప్పండి.

ఆ) మరికొన్ని పొడుపుకథలు చెప్పండి.

## II చదువండి

అ) కింది పొడుపు కథలో పదాలు తారుమారయ్యాయి. సరిచేసి రాయండి.

1) అంగీలు పొట్టి వానికి పుట్టెడు.

_______________

2) మూల నాకి నేల కూర్చుంటుంది.

_______________

3) చప్పుడు కావు కిటారి తలుపులు కిటకిట తలుపులు ఎప్పుడు మూసిన.

_______________

4) గిలక పలక పలకల నడుమ పలక కిందొక వలపల పైనొక

_______________

5) తలుపులు కిటకిట తలుపులు కిటారి మూసిన ఎప్పుడు కావు చప్పుడు

_______________


SCERT TELANGANA

## ఆ) కింది వాక్యాలను చదివి సరియగు బొమ్మలతో జతపరచండి.

1) తోకలేని పిట్ట తొంభై ఆమడలు పోతుంది.



2) గోడమీద బొమ్మ, గొలుసుల బొమ్మ వచ్చేపోయేవారికి వడ్డించే బొమ్మ.



3) ముక్కుమీదికి ఎక్కు, రెండు చెవులు నొక్కు, టక్కు నిక్కులసోకు, జారితే పుటుక్కు.



4) కాళ్ళు ఉన్నా పాదాలు లేనిది.



SCERT TELANGANA

## III రాయండి

అ) పొడుపు కథలు తెలుసుకున్నారు కదా! ఎందుకు నేర్చుకోవాలి?

______________________________

______________________________

______________________________

## IV పదజాలం

ఆ) కింది పదాలతో వాక్యాలు రాయండి.

1) చుక్కలు ______________________________

2) ఉంగరం ______________________________

3) కొబ్బరికాయ ______________________________

4) గులాబి ______________________________

ఇ) కింది గళ్ళలోని పదాలు చదువండి. పాఠంలోని పొడుపుకథలు దాగున్నాయి. వెదికి పొడుపు కథలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| పొట్టి | నీరు | నేల | అరవై |
| వాన | జోరుగా | వానికి | గాలి |
| ఆకాశం | నాకి | మేఘం | తూట్లు |
| పుట్టెడు | దుమ్ము | మూల | మబ్బు |
| కూర్చుంటుంది | అరచేతికి | ధూళి | అంగీలు |

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________


SCERT TELANGANA

## V సృజనాత్మకత

ఉదా: నేను ఇంటికి కాపలా ఉంటాను. భౌ భౌ భౌ భౌ అంటాను ఎవరిని? నేనెవరిని?

**జవాబు : కుక్క**

**కింది చిత్రాల ఆధారంగా పొడుపు కథలు రాయండి.**







SCERT TELANGANA

# 19. ఆవు - పులి (కథ)

అనగనగా ఒక ఆవు. అది అడవికి మేతకు వెళ్ళింది. ఇంతలో దానికి ఒక పులి ఎదురైంది. పులి ఆవు మీదికి దూకి చంపబోయింది. అప్పుడు ఆవు పులిని బతిమిలాడుతూ “అయ్యా! ఇంటి వద్ద నా లేగదూడ ఆకలితో ఉంది. నా లేగదూడకు పాలు ఇచ్చివస్తాను. అప్పుడు నన్ను తిందువుగాని.” అంటూ వేడుకున్నది. “సరే... నీవు వెళ్ళి తొందరగా రావాలి!” అని పులి అన్నది.

ఆవు లేగదూడ దగ్గరకు వెళ్ళింది. కడుపునిండా పాలిచ్చింది. అందరితో ఎలా మెలగాలో బుద్ధులు చెప్పింది. తిరిగి పులి దగ్గరకు వెళ్ళింది.

SCERT TELANGANA



తిరిగి వచ్చిన ఆవును చూసి పులి ఆశ్చర్యపోయింది.

"అయ్యా! ఇప్పుడు నన్ను తిని మీ ఆకలి తీర్చుకోండి" అన్నది ఆవు వినయంగా.

"నువ్వు తిరిగి రావని అనుకున్నాను..." అన్నది పులి ఎంతో ఆశ్చర్యంగా...

"అయ్యా! ఆడినమాట తప్పడం మహాపాపం కదా!" అన్నది ఆవు.

ఆవు నిజాయితీకి పులి మనసు మారింది. "ఆడిన మాట తప్పని నీవెంతో గొప్పదానివి నిన్ను తినను" అని పులి వెళ్ళిపోయింది.

ఆవు ఆనందంగా తన దూడ దగ్గరకి తిరిగి వెళ్ళింది.



SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి

అ) ఆవు పులి కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

ఆ) ఈ కథకు ఇంకో పేరు పెట్టవచ్చు? ఎందుకు?

## II చదువండి

అ) కింది వాక్యాలను, పదాలను పాఠంలో గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1) ఇంతలో దానికి ఒక పులి ఎదురయ్యింది.

2) "అయ్యా! ఇప్పుడు నన్ను తిని మీ ఆకలి తీర్చుకోండి" అన్నది ఆవు వినయంగా.

3) ఆవు నిజాయితీకి పులి మనసు మారింది.

4) ఆవు ఆనందంగా తన దూడ దగ్గరకి తిరిగి వెళ్ళింది.

ఆ) పాఠం ఆధారంగా కింది వాక్యాలను తప్పు, ఒప్పులుగా గుర్తించండి.

1) ఆవు మేతకని ఊరిలోకి వెళ్ళింది. (      )

2) ఆవు లేగ దూడకు బుద్ధులు చెప్పింది (      )

3) ఆవు తిరిగి అడవికి వెళ్ళలేదు. (      )

4) తిరిగి వచ్చిన ఆవును చూసి పులి తినేసింది. (      )

ఇ) పాఠం చదువండి. పాఠంలోని సంయుక్తాక్షర పదాలను రాయండి.

________________ ________________

________________ ________________

SCERT TELANGANA

## III రాయండి

అ) ఆవు తన బిడ్డకు బుద్ధులు చెప్పింది కదా! మరి మీకు ఎవరు అలాంటి బుద్ధులు నేర్పుతారు?

ఆ) కథలో ఆవు గురించి తెలుసుకున్నారు కదా! ఆవు గురించి నాలుగు వాక్యాలు రాయండి.

SCERT TELANGANA

## IV పదజాలం

అ) కింది పదాల వరుసలో వేరుగా ఉన్నదానిని గుర్తించండి.

1) ఆవు, మేక, పులి, గొర్రె

2) బస్సు, కారు, ఆటో, విమానం


3) అరటి, జాజి, జామ, మామిడి

4) ఏనుగు, కాకి, చిలుక, పిట్ట

ఆ) అడవికి సంబంధించిన పదాలు రాయండి.

ఇ) కింది పదాలతో వాక్యాలు రాయండి.

ఉదా :- ఆవు గడ్డి మేస్తుంది




## V సృజనాత్మకత

అ) పాఠం ఆధారంగా 'ఆవు - పులి' కథకు సంభాషణలు రాయండి.

పులి :

ఆవు :

పులి :

ఆవు :

పులి :

ఆవు :

పులి :

ఆవు :


SCERT TELANGANA




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# సహాయం


## చదువు - ఆనందించు





ఒక అడవిలో కుందేలు, కోతి స్నేహంగా ఉండేవి.




ఒక రోజు కుందేలు బావిలో పడింది.





అది కోతి చూసింది.




కోతి ఊడను పట్టుకొని ఊగులాడింది.




కుందేలు కోతి తోకను పట్టుకున్నది.




SCERT TELANGANA

# 20. చిట్టి మొక్క

చిట్టి పొట్టి చేతులతో
చిట్టి మొక్క నాటరా!
మొక్క చుట్టు కంచెవేసి
పదిలంగా పెంచరా!

కొమ్మరెమ్మ విస్తరించి
పైకి పైకి పెరుగురా!
ప్రేమతోడ పలుకరించి
పూలు పండ్లనిచ్చురా! ॥చిట్టి॥



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

స్వచ్ఛమైన గాలినిచ్చి
చల్లనైన నీడనిచ్చి
నింగిలోని మబ్బులనే
నీళ్ళకొరకు తెచ్చురా! ॥చిట్టి॥

పచ్చని ప్రకృతితో భువి
మనను పలకరించురా!
మొక్కల ప్రేమగ పెంచిన
ఆనందమె మనదిరా! ॥చిట్టి॥

SCERT TELANGANA



## I వినండి - మాట్లాడండి

అ) 'చిట్టి మొక్క' గేయం ద్వారా మీరేమి తెలుసుకున్నారో చెప్పండి.

ఆ) చెట్లు లేకుంటే ఏమవుతుంది?

## II చదువండి

అ) కింద ఇచ్చిన గేయంలోని వాక్యాలు తారుమారుగా ఉన్నాయి. సరిచేసి రాయండి.

నింగిలోని మబ్బులనే ____________________

స్వచ్ఛమైన గాలినిచ్చి ____________________

నీళ్ళ కొరకు తెచ్చురా ____________________

చల్లనైన నీడనిచ్చి ____________________

ఆ) గేయాన్ని చదువండి. గేయంలోని ప్రాస పదాలు రాయండి.

ఉదా: నాటరా పెంచరా

____________________ ____________________

____________________ ____________________

ఇ) కింది వాక్యాలు చదువండి. ఈ భావానికి చెందిన గేయ పాదాలను పాఠంలో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1) చెట్లు మనకు ప్రేమతో పండ్లను, పూలను ఇస్తాయి.

2) మొక్కలను ప్రేమగా పెంచితే మనకు ఆనందాన్ని ఇస్తాయి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## III రాయండి

అ) చెట్ల వలన ఉపయోగం ఏమిటి?

______________________________

______________________________

ఆ) "నింగిలోని మబ్బులను నీళ్ళ కొరకు తెచ్చురా!" అంటే ఏమిటి?

______________________________

______________________________

______________________________

______________________________

## IV పదజాలం

అ) వాక్యాలలో గీతగీసిన పదానికి అర్థం రాయండి.

1) <u>నింగి</u>లో చుక్కలు మెరుస్తున్నాయి.

______________________________

2) విలువైన వస్తువులను <u>పదిలము</u>గా దాచుకుంటాం.

______________________________

3) నేను తోటలోని పూలచెట్లు చూడగానే <u>పరవశించి</u> పోయాను.

______________________________

4) <u>భువి</u>పైన మనుషులు, జంతువులు, చెట్లు ఉన్నాయి.

______________________________

SCERT TELANGANA

ఆ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

ఉదా :- ఆనందం

చెట్టు నిండా పూలుపూస్తే ఆనందం కలుగుతుంది.

1) పండ్లు ______

2) స్వచ్ఛమైన ______

3) విస్తరించు ______

4) పలుకరించు ______

## V సృజనాత్మకత

అ) పాఠం బొమ్మను చూడండి. బొమ్మలో పిల్లలు ఏమి మాట్లాడుతున్నారో ఊహించి సంభాషణలు రాయండి.

అక్క : ______

తమ్ముడు : ______

అక్క : ______

తమ్ముడు : ______

అక్క : ______

తమ్ముడు : ______

అక్క : ______

తమ్ముడు : ______

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22